
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 30, మే 2025 16 పేజీలు



## రూ. 9.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి

2వ పేజీలో...






# నకిలీ విత్తనాలు అమ్మే వారిపై.. కఠిన చర్యలు

**జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

**సమీక్షా సమావేశంలో జిల్లా అధికారులతో డిప్యూటీ సిఎం మల్లు భట్టి వక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి**

ఖమ్మం, బ్యూరో, ప్రభాతవార్త : జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి వక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం ప్రజలు వీరోచితంగా పోరాడి సాధించుకున్నారని అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాలు, నగరాలలో ఈ వేడుకలను పండుగలా నిర్వహించాలన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టి వక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు

2 లో..



2వ పేజీలో...

## అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్

- త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు
- తొలిబడి అమ్మ వడి.. మలి బడి అంగన్వాడి బడి
- ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం
- మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు 4000 రూపాయలు అందజేత..
- ప్రారంభించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క












## నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు. ఈ సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు అమ్మేవారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని తెలిపారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు. మనిషికి భూమికి ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలపై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. సమీక్ష లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎరువులు, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని పేర్కొన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్ధిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని కోరారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణకు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయితో పాటు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి పాటిల్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రూ. 9.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

బోనకల్, ప్రభాతవార్త :

మండలంలోని చిన్న బీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాలలో రూ. 9 కోట్ల 49 లక్షల వ్యయంతో కూడిన బీటీ రోడ్ల మరమ్మత్తు పనులకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గురువారం శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులలో భాగంగా ముందుగా గార్లపాడు గ్రామం నుంచి వయా రామాపురం మీదుగా నాగులవంచ వరకు 2.23 కోట్ల నిధులతో వేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చిన్న బీరవల్లి గ్రామం నుంచి నారాయణపురం వరకు 4 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో వేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన అనంతరం మండల కేంద్రంలోని ఇందిరమ్మ డైరీ నిర్మాణ ప్రాంతం నుండి రావినూతల వరకు 2 కోట్ల 76 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అధికారులతో చర్చించి సంబంధిత మ్యాప్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, తహసీల్దార్ ఎమ్. రమాదేవి, ఎంపీడీవో ఆర్ రమాదేవి, డీసీసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మోదుగు సుధీర్ బాబు, పాసంగుల పాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

### మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష

మునగాల మే 29 ప్రభాతవార్త

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని మునగాల మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను మునగాల మండలం ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష , ఎంపీడీవో రమేష్ దీన దయాల్ , మండల వ్యవసాయ అధికారి బి.రాజు తో లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, సమయానికి అనుగుణంగా విత్తన కొరత రాకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు . విత్తనాలను వాటి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేటుకు అమ్మకూడదని తెలియజేశారు. లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద నుంచి, బిల్ తీసుకొని రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి విత్తనాలు తీసుకోవద్దు అని నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతుల కు తెలిపారు. తొలుత స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చలసాని. ప్రసాదరావు, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలి



మునగాల మే 29 ప్రభాతవా ర్త

ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రాజు అన్నారు. గురువారం మండలం లోని సహకార సంఘాల సిఈఓ లు, సిబ్బంది కి మునగాల రైతు వేదిక లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కి యూరియా ఇతర ఎరువుల కొరత రాకుండా ముందస్తుగా మార్క్ఫెడ్ కి నగదు జమచేసి, ఎరువులు తెప్పించాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్ లు, ఈపోస్ మెషిన్ ల ద్వారా యూరియా అమ్మాలని సూచించారు. రైతులకు సరిపడు యూరియా ముందుగానే తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గోడౌన్ లో స్టాక్ నిల్వ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘాల సిఈఓ లు, బసవయ్య, శ్రీనివాసరావు. ప్రవీణ్ రెడ్డి , సుధాకర్ లు సిబ్బంది గణేష్, గోపి, ఎల్లయ్య పాల్గొన్నారు.

## గోవులు తరలిస్తున్న ఇరువురి పై కేసు నమోదు



మునగాల మే 29 ప్రభాతవార్త

గోవుల తరలిస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల పోలీస్ లు ఎన్ హెచ్ 65 ముద్దుల చెరువు స్టేజి దగ్గర పెట్రోలింగ్ చేయుచుండగా కోదాడ వైపు నుంచి మహీంద్రా దోస్త్ వెహికల్ అనుమానంతో ఆపి చెక్ చేయగా అందులో మొత్తం 8 పశువులు ఉన్నాయన్నారు. వాహనాన్ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి వెటర్నరీ డాక్టర్ భాస్కర్ సిబ్బంది నరేష్ లు చెక్ చేయించినట్లు చెప్పారు. పశువులను జియాగూడ గోశాలకు తరలించి పశువుల కొన్నటువంటి కోదాడ టౌన్ కు చెందిన షేక్ .కాజా మొయినుద్దీన్ డ్రైవర్ అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నత్త నడకన రైతు నమోదు ప్రక్రియ

నడిగూడెం, మే 29, ప్రభాతవార్త

:కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన రైతు నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతుంది. ఏప్రిల్ 23న ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 3.05 లక్షల మంది రైతులు ఉన్నారు. ఇప్పటివరకు 26 వేల మంది రైతులను మాత్రమే నమోదు చేశారు. 29 రోజులుగా నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. రైతులు వెంటనే పేర్లను నమోదు చేసుకుంటే కిసాన్ సమ్మాన్ నిధి పైకం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు నమోదు ప్రారంభించారు. పలు సాంకేతిక కారణాలతో నమోదు నత్త నడకన సాగుతుంది. మరో పక్షం రోజులు నమోదు ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తుంది. జూలై మాసంలో కిసాన్ సమ్మాన్ నిధి పైకం జామ కానుంది. జూన్ నాటికి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకుంటే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి రైతు తమ పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

ఆధార్ తో గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నంబర్లతో కూడిన సంఖ్యను ఇస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది రైతులను చైతన్యపరిచి భూముల వివరాలను సరిచూసి నమోదు చేయించాలి. రైతులకు ఉన్న భూమి వివరాలను రెవెన్యూ శాఖ నుండి తీసుకొని ఆధార్ తో అనుసంధానం చేసి రైతులకు ఐడి కేటాయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రకటించే పథకాలన్నీ రైతు ఐడి నుంచి అమలవుతాయి. ప్రధానమంత్రి కిసాన్ లబ్ధిదారులకు వచ్చే లబ్ధి పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి. గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది అధికారులు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ప్రతి రైతుకు యునికోడ్ వస్తుంది. ప్రస్తుతము వ్యవసాయ శాఖ అధికారులు ఇదే పనిలో ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై వచ్చే నెల జూన్ 2వ తేదిన సానుకూల స్పందన

## టి జి వో నేత ఏలూరి శ్రీనివాస రావు

*మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఉద్యోగుల సమస్యలపై వచ్చే నెల 2వ తేదిన ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు అన్నారు. టి జి వో సీనియర్ నాయకులు, పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా మైనారిటీ ల సంక్షేమ అధికారి దాసరి మురళీధర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ హనుమకొండ లో ని మయూరి గార్డెన్స్ లో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరి మాట్లాడుతూ హక్కు ల సాధన కోసం పోరాటానికి సిద్ధంగా వుండాలి అన్నారు. ఉద్యోగులు ఉద్యోగులు గానే ఉండాలని, సంఘాలు ఏ రాజకీయ పార్టీ కి అనుబంధంగా ఉండకుండా పని చేయాలి అన్నారు. మనం సంఘటితంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్య లపై కార్యాచరణ ఉంటుంది అన్నారు. జె ఎ సి ని పునరుద్ధరించామన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగుల పక్షపాతి నని అన్నారు. సమస్యలు ఉన్నప్పుడు సంఘాలు ప్రస్థావించాలని కోరారు. అప్పుడే సభ్యుల సమస్య లు పరిష్కారం అవుతాయని శ్రీహరి అన్నారు. ఉద్యోగానికి న్యాయం చేస్తూ, ఉద్యోగుల సమస్యలపై పని చేయడం అభినందనీయం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. టిజీవో రాష్ట్ర కోశాధికారి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారుల సమస్యల పై అహర్నిశలు పనిచేసారని తెలిపారు. ఉద్యోగులకు పదవీ విరమణ పొందడం సహజమని, వారి ఆరోగ్యం బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకాంక్షి ంచారు. కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి కానీ వారిని అడ్డం పెట్టుకుని రెండు శాతం వున్న ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సంఘం ప్రయత్నాలు ఫలించాలని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల అధికారులు ఘనంగా సన్మానించారు. టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్ రావు అధ్యక్షతన సభ జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణా రెడ్డి, టిజీవో నాయకులు ఆకవరం శ్రీనివాస్, టిజీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్, కోలా రాజేష్, ఆస్నాల శ్రీనివాస్, కిరణ్ టీఎన్ జీవో హనుమకొండ నాయకులు ఆకుల రాజేందర్, సోమయ్య, ఎంపిడివో ల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, వరంగల్ జిల్లా టీ ఎన్ జి వో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడారు. టిజీవో ల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు వనజా రెడ్డి, సర్వర్ హుస్సేన్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. దాసరి కృష్ణా రెడ్డి, డి ఆర్ డి వో మేన శ్రీను, టిజీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాం రెడ్డి, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, కిరణ్ కుమార్, కోలా రాజేష్, ఆస్నాల శ్రీనివాస్, టీఎన్ జీవో హనుమకొండ నాయకులు ఆకుల రాజేందర్, సోమయ్య, సంజీవరెడ్డి, రఘుపతి రెడ్డి, ఎంపిడివో ల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, వరంగల్ జిల్లా టీ ఎన్ జి వో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, దాస్యా నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు





## సురేఖ మండల సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక.

*శాయంపేట, మే 29, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం సురేఖ మండలి సమాఖ్య నూతన పాలకవర్గాన్ని గురువారం ఎన్నికల అబ్జర్వర్ లు ఎన్. ప్రవళిక, ఇ. కవితల ఆధ్వర్యంలో ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గడిపే సుమలత, కార్యదర్శిగా పెద్దకోడపాక గ్రామానికి చెందిన అమ్మ వసంత, కోశాధికారిగా మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పనలను ఈసీ మెంబర్లు ఎన్నుకున్నారు. అనంతరం ఏపీఎం శ్రీధర్ రెడ్డి, సీసీలు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ పొందిన పాలకవర్గాన్ని సత్కరించారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## డి ఈ ఓ వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 29:*

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షి ంచుకోవాలని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి వాసంతి అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన బడిబాట ప్రచార జాతను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఊరి బడి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దామని ప్రతి తల్లిదండ్రులు ముందుకు రావాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నేడు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు రెండు జతల యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని ,ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వం కల్పించిన పదోన్నతుల ద్వారా పాఠశాలల్లో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులుఉన్నారని, ఉపాధ్యాయుల కొరత లేదని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం నేడు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను చైతన్యంచేస్తూ ప్రచార జాతను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదక వర్గ సభ్యురాలు శ్రీమతి విద్యాదేవి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ జ్యోతి ,జిల్లా కార్యదర్శులు పి చంద్రయ్య ,లింగారావు , కే. మోజెస్ ,మెరుగు ప్రసన్నానంద్ , కే సదానందం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ భాస్కరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మచారి, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నార




# నేరాలు-దారుణాలు

## మహిళ మిస్సింగ్

### - పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు



*వైరా, మే29, ప్రభాతవార్త:*

వైరాలో షారోన్ చర్చికి ప్రార్ధన కోసం వచ్చిన మట్టే కళ్యాణి వయసు 25 సంవత్సరాలు, ఆమె కూతురు రుతిక వయసు 5 సంవత్సరాలు కనిపించకపోవడంతో ఆమె తండి మట్టే రాములు వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన మట్టే కళ్యాణికి గత కొన్ని రోజుల నుంచి మానసిక పరిస్థితి బాగోలేక ఖమ్మంలోని మానసిక వైద్యశాలలో, దర్గాల వద్ద చూపించిన తగ్గలేదని దాంతో బుధవారం వైరాలోని షారోన్ చర్చికి ప్రార్ధన చేపిద్దామని తల్లిదండ్రులు తీసుకొని వచ్చారు. చర్చిలో ప్రార్ధనకి హాజరైన కళ్యాణి సాయంత్రం 4గంటల సమయంలో తన కూతురితో బయటికి వెళ్లింది. కొద్దిసేపటికి గమనించినన తల్లిదండ్రులు బయటకు వచ్చి వెతుకులాడగా ఎక్కడ కనిపించలేదు. చర్చి పరిసర ప్రాంతాల్లో ఉన్నవారు ఆటో ఎక్కి తల్లాడ వైపు వెళ్లిందని చెప్పినట్లు వారు తెలిపారు. కళ్యాణి పింక్ డ్రెస్ బ్లాక్ లెగ్గిన్ దుస్తులు ధరించి ఉంది. వివరాలు తెలిసిన వారు వైరా పోలీసులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేయాలి

### - టియుసిఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య డిమాండ్

**కారేపల్లి మే 29 ప్రభాతవార్త :**




మండలం మాధవరం డోలమైట్ మైన్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో జరిగిన సమావేశంలో జిరామయ్య మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని కోరారు. పర్మినెంట్ కార్మికులతో పాటు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. మాదారం స్టీల్ ప్లాంట్ లో ప్రతి సంవత్సరం నష్టాల పేరిట కాంటాక్ట్ కార్మికులను తొలగించాలనినే ఉద్దేశంతో యాజమాన్యం చేస్తున్న కుటిలయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ లో 3,000 మందిని కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి కనీసం బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ సంవత్సరం 2600 మంది కాంటాక్ట్ కార్మికులు తొలగించాలని యాజమాన్యం కుట్ర చేస్తుందని ఈ కుట్రలను కార్మిక వర్గం ఎదిరించాలని వారన్నారు .విశాఖపట్నంలో గత 15 రోజుల నుండి కాంట్రాక్ట్ కార్మికులను తొలగించవద్దని నిరవధిక సమ్మె చేస్తుంటే కనీసం యాజమాన్యం చర్చించకుండా అక్రమంగా అరెస్టు చేయడం కోసం ప్రయత్నం చేయటం దుర్మార్గమైన చర్య వారన్నారు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కాంట్రాక్ట్ కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు అదేవిధంగా గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం ఆశ అంగనవాడి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచాలని వారి డిమాండ్ చేశారు ఈ సమావేశంలో టియుసిఐ కారేపల్లి ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు, ఎస్ కే కైరుద్దీన్, వీరు, ఇబ్రహీం, హుస్సేన్, రవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం ... పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం

-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను స్థానిక అంబేద్కర్ సెంటర్ భద్రాచలం నందు జెండా ఊపి సీనియర్ నాయకులు పి. లక్ష్మినారాయణ ప్రారంభించారు. జాతాను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు గురువారం నుండి జూన్ 5 వరకు ప్రచారం నిర్వహి స్తాయని తెలియజేశారు.



ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లి దండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని బి. రాజు పిలుపునిచ్చారు. పట్టణం లోని అంబేద్కర్ సెంటర్,బస్టాండ్, ఐటిడిఏ రోడ్,తాత గుడి సెంటర్,ప్రభుత్వ జూనియర్ కాలేజ్ , పాత మార్కెట్ , యూ.బీ. రోడ్ జగదీష్ కాలనీ,ఎం.పీ కాలనీ, కేసీఆర్ కాలనీ ఏరియాలలో తొలిరోజు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.మురళీమోహన్ ,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కృష్ణ,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శులు డి.తావుర్య,ఎస్.శైలజ,ఎస్. విజయ కుమార్,ఎం.సత్యనారాయణ,టీవీఎస్ ప్రసాద్, చిన్నక్క భద్రాచలం,బూర్గంపాడు,దుమ్ముగూడెం ఇల్లందు మండల బాధ్యులు ఏ.వెంకటేశ్వర్లు ,బి .రమేష్ ,ఆంగోత్ రాంబాబు,రమేష్ చంద్ ,వి రాంబాబు,రాజా శ్రీనివాస్ ,మహిళా నాయకులు ఇర్పా అనసూయ,నాగమణి ,కార్యకర్తలు శ్యాంసుందర్ ,సీ.హెచ్.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.




## సుదీర్ఘ పోరాట చరిత్ర ... టిపిటిఎఫ్ సొంతం

-రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సుదీర్ఘ పోరాటాల చరిత్ర టిపిటిఎఫ్ సొంతమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు అన్నారు. టిపిటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కార్యాలయం ముందు టిపిటిఎఫ్ పతాకం ఆవిష్కరణ చేసిన అనంతరం జరిగిన సమావేశంలో బుటారి రాజు మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సు, విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం లక్ష్యాలుగా, బాధ్యతలకు నిలబడు, హక్కులకై కలబడు నినాదాలుగా టిపిటిఎఫ్ పనిచేస్తున్నదని అన్నారు. విద్యారంగంలో ప్రైవేట్, కార్పొరేటీకరణలను, ప్రభుత్వ పాఠశాలల మూసివేతలను ఒక వైపు వ్యతిరేకిస్తూ జరిగే పోరాటాలలో పాల్గొంటూనే, మన ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలని, అందుకు బడిబాటలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని, తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ విద్యారంగం పట్ల, ఉపాధ్యాయుల బోధన పట్ల నమ్మకాన్ని కలిగించి, ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల పట్ల అవగాహన కల్పించి అడ్మిషన్లు పెంచడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి వి.ముత్తయ్య, పి.రాంబాబు, ఎం.సత్తెమ్మ, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మిని గురుకులం బాలికల విద్యాలయంలో ప్రవేశాలకై ధరఖాస్తుల ఆహ్వానం

-ఐటిడిఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

2025-26 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన సంక్షేమ మిని గురుకులం బాలికల విద్యాలయంలో 1వ తరగతి, 2వ తరగతి, 5వ తరగతిలో మిగిలిన బ్యాకులాగ్ సీట్లలో ప్రవేశానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మిని గురుకులం బాలికల విద్యాలయం, పినపాక మండలంలో 1వ తరగతిలో ప్రవేశాలకు మరియు 2వ తరగతి, 5వ తరగతులలో మిగిలిన బ్యాకులాగ్ సీట్ల ప్రవేశమునకు అర్హత కల్గిన స్థానిక గిరిజన పినపాక మండలం)విద్యార్థినులకు



మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని,స్థానిక మం డల విద్యార్థినులు లేని యెడల సమీప మండ లాల విద్యార్థినులకు ప్రవేశమునకు రెండవ ప్రాధా న్యత ఇవ్వబడునని ఆయన అన్నారు. కావున అర్హత గల విద్యార్థినులు వారి యొక్క ధరఖాస్తును ప్రధానోపాధ్యాయురాలు, మిని గురుకులం, పినపాక నందు ఈనెల 30వ తేదీ నుండి వచ్చే నెల ఆరవ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించాలని, దరఖాస్తులు చేయడానికి అభ్యర్థి రెండు పాసు పోటో, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డ్, పుట్టిన తేది మరియు మొబైల్ నెంబరును పొందువర్చలని ఆయన అన్నారు. అట్టి ప్రవేశములకు తరగతుల వారీగా ఖాళీల వివరములు:1 వ తరగతిలో 30 సీట్లు,2వ తరగతిలో 01 సీటు,5వ తరగతిలో 08 సీట్లు,మొత్తం ఖాళీలు 39ఉన్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయుట జరుగునని మరియు ఇట్టి పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం నందు (సీబీఎస్ఈ) సిలబస్ లో విద్యాబోధన కలదని, ఒకటవ తరగతిలో ప్రవేశం పొందగోరు విద్యార్థినిల వయస్సు ఆరు సంవత్సరాలు ఉండాలని ఆయన తెలుపుతూ ఇతర వివరముల కొరకు 9701495907, 7702652708 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయడమే ధ్యేయం

-ముగిసిన జమాతే ఇస్లామిక్ హింద్ సమ్మర్ క్యాంపు

బూర్గంపహాడ్, మే 30 ,ప్రభాతవార్త:



జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక పట్టణ శాఖ ఆధ్వర్యంలో మే 25 నుండి మే 29 తేదీ వరకు 5 రోజులు పాటు సాజిదా మజీద్ లో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ఖురాన్ పఠనం, ప్రవక్త (స.అ) జీవిత విశేషాలు, వ్యక్తిత్వ వికాసం, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఐదు రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య వక్తలుగా జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక పట్టణ అధ్యక్షులు జహీర్ పాషా. జమాతే ఇస్లామిక్ హింద్ సభ్యులు షేక్ నాగూర్ వలి (బాబా), షేక్ అబ్దుల్ సలీం. పాల్గొని ప్రసంగించారు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయటమే జమాతే ఇస్లామిక్ హిందూ ముఖ్య ఉద్దేశం అన్నారు అనంతరం ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జమాత్ఎఇస్లామీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలాన్ని సందర్శించిన కేంద్ర ప్రభుత్వ బృందం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవెలప్‌మెంట్ (ఎంవోఆర్డీ) బృందం గురు వారం దుమ్ము గూడెం మండలంలో పర్యటించారు. ఈ నెల 26 నుంచి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పలు అభివృద్ధి పనుల సందర్శనలో భాగంగా చివరి రోజైన గురువారం దుమ్ముగూడెం మండలానికి చేరుకున్నారు. ఈ క్రమంలో పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం సీతమ్మ వారి నారచీరల ప్రదేశాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆ బృందం అండర్ సెక్రటరి (బడ్జెట్) రాకేష్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ అమిత్‌కుమార్, మండల పరిషత్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## దుమ్ముగూడెంలో సాగిన యూటీఎఫ్ ప్రచార జాత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యూటీఎఫ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం భద్రాచలంలో ప్రారంభించిన ప్రచార జాత దుమ్ముగూడెంలోని నరసాపురం, రేగుబల్లి, లక్ష్మీనగరం, ములకపాడు క్రాస్‌రోడ్డు, నల్లబెల్లి, పర్ణశాల గ్రామాలలో సాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐటీసీలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

సారపాక, ప్రభాతవార్త :



సారపాక ఐటీసీ పీయస్‌పీడీ కాగితపు పరిశ్రమ నందు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దుమ్ముగూడెం మండలం కమలాపురం గ్రామానికి చెందిన పర్షిక హరీష్ (24) ఐటీసీ పీయస్‌పీడీ కర్మాగారంలో పాల్వంచ పద్మాఇన్సులేషన్ కాంట్రాక్టర్స్ బండి అంజయ్య, వరుణ్ బాబు వద్ద కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం కర్మాగారం నందు సుమారు 50 అడుగుల ఎత్తులో రూఫ్ షీట్ వర్క్ చేస్తున్న సమయంలో కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు.



## పీవీకే 5గనిలో కార్మికుల సమస్యలపై అండర్ గ్రౌండ్ విజిట్ చేసిన ఐఎన్‌టీయుసి నాయకులు

**కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:**

పీవీకే 5గనిలో కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలోఐ ఎన్ టీ యు సి నాయకులు అండర్ గ్రౌండ్ లోని కంటిన్యూ మైనర్ డిస్ట్రిక్ట్ ను సందర్శించి అక్కడ పనిచేస్తున్న కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. వాటర్ సమస్యలు, బోల్ట్ టింగ్ సమస్యలు, మ్యాన్ రైడింగ్ సమస్యలు, ఈ ఎం సమస్యలు ఐ ఎన్ టీ యు సి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగినది. ఈ సమస్యలను గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మరియు ఏజెంట్ గారి దృష్టికి తీసుకురావడం జరిగినది. వారు వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, చిలక. రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సంబమూర్తి, జి. నవీన్, కొమ్ము సాంబయ్య, గన్ శ్యాం, పోశం శ్రీనివాస్, సీతారాం, చిరంజీవి, రమాకాంత్ పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఢిల్లీ జాతీయ సమావేశానికి ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ హాజరు

**కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:**

ఢిల్లీ లో యూనిసెఫ్ సహకారంతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఎన్సీడీ కార్యక్రమం అధికారి డాక్టర్ వి మధు వరుణ్ హాజరయ్యారు మానవ ఆరోగ్యం పై వాతావరణ మార్పుల ప్రభావాలు, దేశంలో వాతావరణ అనుకూలత కోసం ఆవిష్కరణలు, పరస్పర అధ్యయనాన్ని




బలోపేతం చేయటం అనే అంశాలపై ఈ సదస్సును నిర్వహిస్తున్నారు దేశవ్యాప్తంగా ప్రముఖులు విధాన నిర్ణయాలు, వైద్య ఆరోగ్య రంగా నిపుణులు 28.05.2025 29.05.2025 తేదీలలో హాజరు అయ్యారు.

## మదన్‌లాల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి వనమా

**కొత్తగూడెం టౌన్, మే 29 – ప్రభాతవార్త:**




మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ మృతికి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సంతాపం తెలిపారు. ఖమ్మం జిల్లా ఈర్లపూడి గ్రామంలో ఉన్న మదన్‌లాల్ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ గారు నాకు మంచి మిత్రుడని ఎంతో ఆప్యాయమైన మిత్రుని కోల్పోయనని, వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి వనమా అన్నారు. వనమా వెంట రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్‌రావు, మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్కె అన్వర్ భాష, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీ ఉర్దూగర్ డైరక్టర్ మజీద్, బొందుగల శ్రీధర్, ఏనుగుల శ్రీను, కోయాడ శ్రీను, రాజేందర్, లచ్చిరాం, చిన్న శ్రీను, మైను, అక్బర్, గొడ్ల శ్రీను, రాజు, మదన్ లాల్ గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్‌గా కొత్తగూడెం ఏర్పాటు

- జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కార్పోరేషన్ కమిషనర్‌గా సుజాత నియామకం

**కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పోరేషన్‌గా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. ఈ నేపద్యంలో తాజాగా గురువారం నాడు కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్‌ను ప్రకటిస్తూ జీవోను విడుదల చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్పోరేషన్ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు. ఆయన కృషి కార్యరూపం దాల్చింది. కార్పోరేషన్ ఏర్పాటుకు జీవో విడుదల కావడంతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ మేరకు కొత్తగూడెం కార్పోరేషన్ కమిషనర్‌గా ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సుజాతను నియమించారు., అయితే సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలు, పాల్వంచ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఇక కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్‌లో విలీనం కానున్నాయి. ఆయా పంచాయతీలు, పాల్వంచ మున్సిపాలిటీకి సంబంధించిన ఆస్తులు, ఇతరత్రా కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్‌కు బదలాయింపుచేయనున్నారు.

## రహదారులు, బ్రిడ్జిల నిర్మాణాలతోనే మారుమూల ప్రాంతాల అభివృద్ధి

- దశాబ్దాల నాటి ప్రజల కష్టాలకు పరిష్కారం దొరికింది
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మంత్రి ధనసరి సీతక్క
- పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:**




మారుమూల ప్రాంతాల అభివృద్ధి రహదారులు మరియు బ్రిడ్జిల నిర్మాణాలతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం పాత పాల్వంచ నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద రూ.6.50 కోట్ల రూపాయలతో నిర్మించునున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరియు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో హైవేలు, స్కై వేలు మరియు ఫ్లై వేలు అన్ని వచ్చినప్పటికీ మారుమూల ప్రాంతాల్లో ఇప్పటివరకు వన్ వేలు కూడా రాలేదని అన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి గూడెం, తండాకు, గ్రామాలకు పంచాయతీలకు మరియు మండలాలకు రోడ్డు కనెక్టివిటీ ఉండే విధంగా రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చే సంక్షేమ పథకాలు మారుమూల ప్రాంతాల ప్రజలకు అందించడానికి రహదారులు ముఖ్యమన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతం అని చెప్పాలంటే ఆ ప్రాంతానికి కమ్యూనికేషన్ మరియు కనెక్టివిటీ అవసరం అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మారుమూల ప్రాంతాల ప్రజలు, గర్భిణీలు వాగులు వంకలు దాటాలంటే బ్రిడ్జిల నిర్మాణం తప్పనిసరి అని ఆమె తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. దశాబ్దాల నాటి పెనుబల్లి గ్రామ ప్రజల ఇబ్బందులకు బ్రిడ్జి నిర్మాణంతో పరిష్కారం దొరికిందన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా బ్రిడ్జి నిర్మాణంలో మార్పు చేసి అవసరమైతే ఇంకా ఎక్కువ నిధులు కేటాయిస్తామని తెలియజేసినందుకు మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రహదారులతో పాటు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, కమిషనర్ సుజాత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ సింగ్ నాయక్ గ్రంధాలయ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

**చుంచుపల్లి, మే 29 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నాయకుడు లాల్‌సింగ్ నాయక్‌కు గ్రంధాలయ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్‌డిమాండ్ చేశారు. చుంచుపల్లి మండలం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోత్ గీతకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ... లంబాడాలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడాలకు ప్రాధాన్యత తగ్గించారని, అయినా కూడా కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి విజయానికి ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ తరఫున కృషి చేశామన్నారు. రాష్ట్ర నామినెట్ పదవుల్లో కూడ గిరిజన లంబాడాలకు సముచిత స్థానం కల్పించలేదని, ఉమ్మడి జిల్లా నుండి ఒక్క పదవి కూడ లంబాడాలకు ఇవ్వలేదని, త్వరలో ప్రకటించనున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదిరించి అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేసి అనేక తప్పుడు కేసులు ఎదుర్కొని కూడ గిరిజన సామాజిక వర్గాన్ని ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ద్వారా నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ ప్రభుత్వ ఏర్పాటు కోసం కీలకంగా పనిచేసిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ నాయకులు బోడ లక్‌పతి, బానోత్ చందర్, బానోత్ హరి, బోడ రామ, చందర్, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏఎస్పీ ఆపరేషన్స్‌గా నరేందర్

**కొత్తగూడెం క్రైం, మే 29 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా జి.నరేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# పుణ్య శ్లోక లోక మాత రాణి అహల్య బాయ్ హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలు





**పాల్వంచ టౌన్, మే 29 – ప్రభాతవార్త:**

దేశం అంత ఘనంగా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం బీజేపీ దానిలో భాగంగా గురువారం పాల్వంచలో దేవాలయాలలో పురోహితులని, చేనేత కార్మికుల సమాజం అయిన పద్మశాలి సోదరులని ఘనంగా సన్మానించిన బీజేపీ గట్టాయిగూడెం ఆంజనేయ స్వామి దేవస్థానంలో పాల్వంచ లోని పూజారులని సన్మానించిన బీజేపీ తరువాత పద్మశాలి సోదరులని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... లోక మాత అహల్య బాయ్ ఇండోర్ కేంద్రంగా పరిపాలన సాగించారు. రాణి అహల్య బాయ్ గారు దేశంలోని అనేక దేవాలయాలని పునరుద్దరణ చేసినది కాశి మధుర అయోధ్య రామేశ్వరం పూరి ఇలా ఉత్తర భారతం నుండి దక్షిణ భారతం వరకు ఆలయాలు పునరుద్దరణ అదే విదంగా మహిళ సాధికారత కోసం విశేషంగా కృషి చేసారు మహేశ్వరం పేరు మీద చేనేత చీరలు తయారు చేయించి మహేశ్వరం చీరలని ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ కలిగేలాగ చేసి మన చేనేత మహిళ కార్మికుల కి ఉపాధి చూపెట్టిన ఘనత అహల్య బాయ్ అని అన్నారు. సామజిక సేవలో పర్యావరణ పరిరక్షణ కోసం 300 సంవత్సరం ల క్రితమే కృషి చేసిన మహోన్నత వ్యక్తి రాణి అహల్య బాయ్ గారు అంతే కాదు వారణాసి కేంద్రం గా బ్రహ్మ పురి



స్థాపించి అనేక మంది విద్యార్థులకి విద్య ని అందించిన చరిత్ర రాణి అహల్య బాయ్ ది అని అన్నారు శ్రీ హల్య కామాదేను అనే పుస్తకం రచించి రాజధర్మం పరిపాలన సూత్రాలు నైతిక విలువలు ప్రపంచం కి అందించిన మహనీయురాలు రాణి అహల్య బాయ్ తమ రాజ్యం లోనే కాకుండా ఇతర రాజ్యాల సంక్షేమం కోసం కూడా తమ నిధులు వెచ్చించిన గొప్ప పరిపాలన మూర్తి అటువంటి మహనీయురాలు అహల్య బాయ్ గారి 300 వ జయంతి సందర్బంగా సమాజం లోని ప్రముఖులని సన్మానం చేసి అహల్య బాయ్ చరిత్ర ని తెలియచేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సన్మానం వింజమూరు మురళి చార్యులు, వింజమూరి వేణుగోపాలచార్యులు, సర్వదేవ బట్ల ఆంజనేయ శర్మ, శ్రీరంగ శేషాచార్యులు, ఆరుట్ల లక్ష్మణాచార్యులు, సర్వదేవపట్ల హారీష్ కుమార్, శేషం వెంకటగోపాలచార్యులు, నరసింహమూర్తి, గోడవర్తి రంగనాథ చార్యులు, గొడవర్తి రవికుమార్ చార్యులు, ఆరవల్లి భార్గవాచార్యులు, ఆరవల్లి రఘురామ చార్యులు , శేష వెంకటాచార్యులు, చేనేలు నేత పద్మశాలి సంఘాలను సన్మానించడం జరిగింది. మానుపూరి ప్రభాకర్, దోమల ప్రవీణ్, దోమల కిషోర్, శంకర్ బాబు, భోగి వెంకటేశ్వర్లు, భోగి ఉదయ్ కుమార్ , వల్లకాటి వెంకటేశ్వర్లు, బొప్పరాతి నరేంద్ర కుమార్, సన్మానించడం జరిగింది.

# పదవీ విరమణ పొందుతున్న జీఎం సివిల్‌కు సన్మానం

**కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:**

ఈ నెల 31వ తేదీన జిఎం (సివిల్) తిరుకోటి సూర్యనారాయణ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఘనంగా పుష్పగుచ్చంతో మరియు శాలువా లతో కొత్తగూడెం ఏరియా అధికారులు, జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... తిరుకోటి సూర్యనారాయణ కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది. వారు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని వారు చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పనిచేసి, అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు, ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజెనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే హన సుమలత, డిజిఎం(ఐఈ) ఎన్. యోహాన్, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు,



ఏరియా స్టోర్ ఇంచార్జ్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ ఎం. పరశురాములు ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్. పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, అధికారులు వివి మధుకర్, బి. శంకర్ ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీల ఏర్పాటు: గాంధీ నాయక్

**లక్ష్మీదేవిపల్లి, మే 29 – ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాలోత్. గాంధీ నాయక్ గారు బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బీజేపీ జెండా ప్రతి ఊర్లోనూ ఎగరేసేలా, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మారుమూల ప్రాంతాల కార్యకర్తలను సైతం మండల కమిటీలోకి తీసుకోవడంతోపాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రతినిధ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.

## కేటీపీఎస్‌లో కార్మికుల ధర్నా

**పాల్వంచ టౌన్, మే 29 – ప్రభాతవార్త:**

తెలంగాణ స్టేట్ పవర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌సీసీవోఈఈఈ(నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిూస్ అండ్ ఇంజనీర్స్) పిలుపు మేరకు స్థానిక కేటీపీఎస్ ఏడవ దశ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఈ రోజు ఉత్తరప్రదేశ్ డిస్కమ్ ల ప్రైవేటీకరణ అంశం మరియు ఉద్యోగుల పట్ల అప్రజాస్వామిక విధానాల పట్ల వారికి సంఘీభావంగా ఈ రోజు అనగా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మెయిన్ గేట్ వద్ద బోజన విరామ నిరసన కార్యక్రమ చేపట్టారు.ఈ కార్యక్రమం లో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రైవేటీకరణ విధానానికి వ్యతిరేకం గా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో రితిది నాయకులు బ్రహ్మాజీ, యాస్మిన్, రాజేందర్,రాధాకృష్ణ, వెంపటి వెంకటేశ్వర్లు,నరసింహారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.







## కిన్నెరసానిలో మంత్రి సీతక్కకు సన్మానం

### - పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, మే 29 – ప్రభాతవార్త:**



పాల్వంచ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖ,స్త్రీ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం కిన్నెరసానిలో ఆదివాసి అవగాహన కార్యక్రమము అనంతరం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, బొకేలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పీటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, పైడిపల్లి మహేష్,లిదిలీ కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, అడ్వకేట్ శివారెడ్డి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్లసుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎర్రంశెట్టి మధు, మాలోత్ కోటి నాయక్, హెచ్ మధు, సందు ప్రభాకర్, ఎస్కే బాషా కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఎమ్మెల్యే జారే

### - రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఆస్పత్రికి తరలింపు



**ములకలపల్లి మే 29 ప్రభాతవార్త :**

పాల్వంచ మండలం కిన్నెరసాని ప్రోగ్రాంలో పాల్గొని తిరిగి వస్తున్న సమయంలో గంగారాం అటవీ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఎక్కించుకుని ప్రభుత్య ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. దమ్మపేట నుండి కుటుంబ సభ్యులతో కలిసి బైక్ పై వస్తున్న ములకలపల్లి మండలంలోని పాతాగంగరం గ్రామనికి చెందిన సున్నం వెంకటేష్ బైకు ప్రమాదవశాత్తు పడిపోవడంతో సున్నం వెంకటేష్ కాళ్ళు విరిగింది. తన కుమారుడు కి భార్య కి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.ప్రోగ్రాం ముగించుకొని క్యాంప్ కార్యాలయనికి వస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో ఉటఉటినా క్షతగాత్రులను తన వహనంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తికి వెంటనే వైద్యం అందేలా వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు.మరో సారి మానవత్వం చాటిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణని పలువురు అభినందించారు.



# ఏకేఆర్ హాస్పిటల్స్‌లో పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు

**- పేద పాస్టర్‌లకు ఏకేఆర్ హెల్త్ కార్డులు**

**మధిర మే 29 ప్రభాతవార్త :**

నిరుపేదలు మధ్య తరగతి వర్గాలకు చెందిన ప్రజలకు సేవ తత్పరతతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని డా.అనిమల్ల కొండలరావు తెలిపారు. గురువారం పట్టణంలోని ఏకేఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మధిర ఎర్రుపాలెం బోనకల్ మైలవరం మండలాల పరిధిలోని పాస్టర్లకు ఉచిత వైద్య శిబిరాన్ని అనంతరం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్ అధినేత డా.కొండలరావు మాట్లాడుతూ రెండు దశాబ్దాల నుండి మధిర పట్టణంలో ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ వస్తున్నామని ప్రస్తుతం మల్టీ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ఈ ప్రాంతంలోని పేద మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఫీజులతో వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సేవే ఆశయంగా మెరుగైన వైద్యం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలు ఆసుపత్రి ద్వారా అందుబాటులో ఉన్న సేవలను



సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాస్టర్లకు ఆసుపత్రి హెల్త్ కార్డులను ఆయన అందజేశారు. ఈ హెల్త్ కార్డు ద్వారా 50 శాతం మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధిర మండల పాస్టర్స్ అసోసియేషన్ నిర్వాహకులు కమిటీ అధ్యక్షులు దోర్నాల కరుణ జోషఫ్, జాయింట్ సెక్రటరీ ఎన్.జాషువా, తడిక మళ్ళ జాన్ వేస్లీ, అప్పారావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ నాగేశ్వరావు, చావా వేణు, పాస్టర్ ప్రసాద్, బాలరాజ్, ఆనంద్ రావు, బాబురావు నథనియెల్, యేసు రత్నం, జీ.దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్య మహిళ కు కుట్టుమిషన్ పంపిణీ

**నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్త:**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్వైజర్ బోర్డు చైర్మన్, వాసవి ప్రదాత రేగూరి హనుమంతరావు జన్మదినోత్సవం ను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు పేద ఆర్యవైశ్య మహిళ కందిబండ సువర్ణ కు కుట్టుమిషన్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గం గోళ్ళ రాధాకృష్ణ, మాశెట్టి వరప్రసాద్, గుంటుపల్లి దివాకర్ గుప్తా, ఖమ్మం




కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ , దోసపాటి చంద్రశేఖర్ , వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రమన్యం , ఎర్ర కోటేశ్వరరావు, రేగూరి వాసవి, దోసపాటి ఉషారాణి, కొత్త కరుణ తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయి ఇందిరమ్మ ఇళ్ల పథకం.. మంజూరు పత్రాల పంపిణీ

**- 34 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నియమక పత్రాలు అందజేత**

**తిరుమలయపాలెం, మే 29 (ప్రభాతవార్త) :**

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామపంచాయతీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన 34 మంది లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, మహిళలకు అందించే సంక్షేమ పథకాలు మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తున్నామని తెలిపారు.మొదటి విడతలో 34 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే, త్వరలోనే రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మొరపాక. నాగయ్య, కటుకూరి జోత్స్న, ధర్మపురి మంజుల, వీరబోయిన గంగయ్య, గూడూరు ఉమామహేశ్వర్ మరియు ఆత్మ కమిటీ




మెంబర్ ఉప్పునూతల. నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి. శ్రీనివాసరెడ్డి గూడూరు ఉపేందర్, దోనెపల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ గుండాల లింగయ్య, గుండాల ఎల్లయ్య, గుండెబోయిన. ముత్తయ్య, బండారు సురేష్ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వీరమల్ల నరేష్ , నల్లగట్టు.లింగమ్మ , కొండ. రేణుక, పులి రమ్య గౌరబోయిన విజయ, కొత్తపెల్లి సైదమ్మ, బానోత్ రావుజా, పడిశాల ఇందిర, జెల్ల పాపయ్య, మందడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి

**- కొనుగోలు బిల్లు తీసుకోవడం తప్పనిసరి**

**- లైసెన్సు లేని వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దు**

**- మండల వ్యవసాయ శాఖ అధికారి**

**కారేపల్లి మే 29 ప్రభాతవార్త :**

వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని లైసెన్సు గల డీలర్ల వద్ద కొనుగోలు చేసి తప్పనిసరిగా రైతుల బిల్లు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. కారేపల్లి లో గురువారం మాట్లాడుతూవ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.తెలియని డీలర్ల వద్ద విత్తనాలు కొనవద్దని కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు బిల్లుపై డీలర్ రైతు సంతకాలు ఉండాలని తీసుకున్న బిల్లును రైతులు భద్రపరుచుకోవాలని కోరారు.బిల్లును పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రపరచుకుంటే అవసరమైనప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులునాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోవాలనిస్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి దిగుబడి ఇచ్చే. మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు



.బీ.టీ. ııı పత్తి విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గడ్డి మందు తట్టుకునే రకాలుఖీ అంటూ బీ.టీ. ııı విత్తనాలు అమ్ముతున్నవారిని గుర్తించినపుడు వెంటనే తెలియపరచాలని కోరారు. ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు, తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్టపరంగా బాధ్యతవహించాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా దఅడ్వాన్సులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వాలనిఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే, వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారురైతులు గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అధీకృత డీలర్ల వద్ద నుండి బిల్ తీసుకొని కొనుగోలు చేయాలని తెలిపారు.




# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- విత్తన విక్రయ దుకాణాలలలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు**

**ఎర్రుపాలెం మే 29 ప్రభాతవార్త :**



రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని నకిలీ విత్తనాల జాడ కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల టాస్క్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. గురువారం ఎర్రుపాలెం మండల పరిధిలోని విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారి శివ, ఎర్రుపాలెం ఎస్సై రమేష్ లతోపాటు టాస్క్ ఫోర్స్ సభ్యులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో విత్తన దుకాణదారుల లైసెన్సులు, విత్తనాల స్టాకును, ఇన్వాయిస్ లను, బిల్ బుక్స్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విత్తన చట్టం 1966 కి లోబడి గుర్తింపు పొందిన కంపెనీల ద్వారా పరిశీలన చేసిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే క్రయ విక్రయాలు చేయాలన్నారు. నకిలీ విత్తనాల ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని, గుర్తింపు లేని కంపెనీల ద్వారా కొంతమంది గ్రామీణ ప్రాంతాల్లో రైతులను మభ్యపెట్టి అధిక దిగుబడులు వస్తాయని ప్రచారాలు నిర్వహించి విత్తనాల విక్రయాలు చేపడుతున్నారని ఇటువంటి సంఘటనలు మండల పరిధిలో జరగరాదని హెచ్చరించారు. నకిలీ విత్తనాల కు సంబంధించి క్రయవిక్రయాలు జరిగినట్లు సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారి పైన చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

# పచ్చి రొట్ట ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చు: ఏడీఏ

**చింతకాని ప్రభాతవార్త మే 29:**



పచ్చిరొట్ట ద్వారా భూసారం పెంచుకోవచ్చని మధిర ఏడిఏ ఎస్ విజయచంద్ర తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రైతన్నలకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో మాగానిలో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకోవడం వల్ల భూసారం పెరగడమే కాకుండా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు రావడం జరుగుతుందన్నారు అంతేకాకుండా వరిలో కలుపు నివారణ కూడా చేసుకోవచ్చని అన్నారు నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సబ్సిడీ ద్వారా రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ మానస, నాగులవంచ సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరి రావు, నాగులవంచ, జగన్నాథపురం, ప్రొద్దుటూరు , ఏఈఓ లు తాహియ నౌసిన్,దారాగాని కళ్యాణి సొసైటీ సీఈవో యాలమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# తొలకరి పలకరింపు



**ముందే వచ్చిన రుతుపవనాలు**
**జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలు**
**932.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు**
**ఏరువాకకు ముందస్తు సన్నాహాలు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మే నెల చివరిలోనే తొలకరి పలకరించింది... మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ వర్షం కురిసింది... జిల్లావ్యాప్తంగా 932 పాయింట్ రెండు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది .... జిల్లా సగటు వర్షపాతం , 44.4 మిల్లీమీటర్లుగా నమోదయింది.... దీంతో పల్లెల్లో ఏరువాక సాగేందుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు... రుతుపవనాల రాకతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వస్తున్న వార్తలు రైతులు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.....

ఎండలు మండే రోహిణి లో మబ్బులు కమ్మిన నీలాకాశం ఓ అద్భుతం...

ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధంగా ఉన్న రైతులు విత్తనాలు సమకూర్చుకునే పనిలో పడ్డారు... అయితే అన్నదాతలు విత్తనాల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు....

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతాంగం ఈ సంవత్సరం వారం రోజులు ముందు ఏరువాక , సాగేందుకు సిద్ధమవుతున్నారు ..ఇప్పటికే మెట్ట పొలాల దుక్కులు దున్ని భూముల్లో పశువుల ఎరువులు తోలి , పొలాలను చదును చేసి సిద్ధంగా ఉంచారు.

ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో తొలకరి పలకరించడం, రైతన్నలు ఏరువాక సాగడం జరుగుతూ ఉంటుంది. కానీ ఈ సంవత్సరం మే చివరి వారంలోనే నైరుతి రుతుపవనాల ఆగమనంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు చెప్పారు. అందుకు , అనుగుణంగానే ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లోనూ వర్షా లు కురుస్తున్నాయి.

మారిన ప్రస్తు త వాతావరణం భగభగ మండే ఎండలు వడగాడుపులతో అల్లాడించే రోహిణి కార్తె, చల్లబడిపోయి మృగశిర కార్తెను , తలపిస్తోంది.

ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాసంగి పంటలుగా పెసర, కంది, మొక్కజొన్న, మినుములు, పత్తి, తదితర పంటలకు విత్తనాలు వేస్తారు. జూన్ మొదటి వారంలో విత్తనం మొలకెత్తేందుకు అవసరమైన మేర భూమిలో తేమ ఉండేలా చూసి విత్తనాలు వేస్తారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో మిర్చి నారు ఇతర పంటలకు సంబంధించిన నార్లు కూడా పోస్తారు. ఈ సంవత్సరం , వర్షాల రాకతో ముందుగానే విత్తనాలు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**దంచి కొడుతున్న వానలు.....**

జిల్లావ్యాప్తంగా వానలు దంచి కొడుతున్నాయి. గత నాలుగైదు రోజులుగా చెదురుమదురుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ మంగళవారం దాదాపు అన్ని మండలాల్లోనూ భారీ వర్షాలు కురిసాయి. జిల్లా వ్యాప్తంగా 932.2 మిల్లీమీటర్ల వర్షం కురవగా జిల్లా సగటు వర్షపాతం 44.4 మిల్లీమీటర్లుగా నమోదయింది జిల్లాలో అత్యధికంగా వైరా మండలంలో 106.2 మిల్లీమీటర్ల వర్షం కురవగా అతి తక్కువ వర్షపాతం కల్లూరు మండలంలో 1.8 మిల్లీ మీటర్లు గా నమోదయింది. సింగరేణి మండలంలో 7.4 మిల్లీమీటర్లు, కామేపల్లి 10.4 , రఘునాథపాలెం 86.2, ఖమ్మం రూరల్ 67.4, తిరుమల పాలెం 57.4, కూసుమంచి 15.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. నేలకొండపల్లి మండలంలో 69.4 మిల్లీమీటర్లు, ముదిగొండ 40.2 , చింతకాని 57.2 , ఖమ్మం అర్బన్36.8, కొనిజర్ల మండలంలో



88.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగా ఏనుకూరు మండలంలో 32.8 మిల్లీమీటర్లు, కల్లూరు మండలంలో అత్యల్పంగా 1.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కల్లూరు 11.4, సత్తుపల్లి 6.8 , వేంసూరు 11.2, తల్లాడ 60.5, వైరా మండలంలో అత్యధికంగా 106. 2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. బోనకల్ 66.3 , మధిర 56.4, ఎర్రుపాలెం42.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది మొత్తం మీద జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ వర్షం కురిసింది.

**కల్తీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలి**

కల్తీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నారు. గత సంవత్సరం కూడా మిర్చి విత్తనాలు కల్తీవి కావడంతో వైరా తిరుమలాయపాలెం కొండిచెర్ల మండలాలకు చెందిన కొంతమంది మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తి మిర్చి మొక్కజొన్న విత్తనాల విషయంలో రైతులు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన కంపెనీకి సంబంధించిన రసీదులు జాగ్రత్తగా ఉంచాలని అవి సరైన కంపెనీ విత్తనాలు కాదు సరిచూసుకొని మరి కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ముందస్తు వర్షాలతో పల్లెల్లో యాసంగి సీజన్ ప్రారంభమైంది.


# గుంతలు చూస్తే... గుండెలు గుబేల్

**ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి గుంతల మయం**
**మోకాళ్ళ లోతు గుంతలతో వాహనదారుల ఇబ్బందులు**

ఇల్లెందు అర్బన్, మే 28, ప్రభాతవార్త:



ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి లలితాపురం వద్ద రహదారి గుంతల మయం ఁగా మారింది.. మోకాళ్ళ లోతు గుంతలతో వాహన దారుల గుండెలు గుబేల్ మంటున్నాయి.. గుంతల లోతు అర్థం కాక వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.. గత మూడు సంవత్సరాలుగా ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడినప్పటికీ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల వర్షాలతో గుంతలలో నీళ్లు పేరుకుపోవడంతో గుంత లోతు తెలియక వాహనదారులు గుంతలు ఇరుక్కుపోతున్నారు. వాహనాల వేగంతో గుంతల్లో పడి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గుంతలు కారణమవుతున్నాయి. ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి కావడంతో తరచూ వందలాది వాహనాలు ఈ మార్గం గుండా వెళ్తుంటాయి. ఎండాకాలంలో గుంతల తీవ్రతను అర్థం చేసుకొని వాహనదారులు అలర్ట్ గా వాహనాలు నడుపుతున్నారు.. వర్షాలు పడడంతో మోకాళ్ళ లోతు గుంతలలో నీళ్ల కూడుకుపోవడంతో గుంతల లోతు అర్థం కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాత్కాలికంగా మట్టి పోసి అప్పుడప్పుడు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వతంగా గుంతలను పూడ్చే ప్రక్రియకు ముందడుగు వేయకపోవడం వాహనదారుల పట్ల శాపంగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి కావడంతో రాత్రి సమయాలలో సైతం భారీ వాహనాలతో ఈ గుంతలు మరింత పెరుగుతున్నా యని ప్రజలు స్థానికులు వాపోతున్నా రు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి గుంతలను వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# నాణ్యత ప్రమాణాలు పెంచి వినియోగదారులను నిలుపుకోవాలి

**- నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలి**
**- పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి**
**- కోలిండియా, సింగరేణి పై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష**

కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:

రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా




వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నా రు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ... బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో మంత్రి సీతక్క

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఉదయం రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంరక్షణ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) దర్శించుకున్నారు. బుధవారం కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రామయ్యను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఆవరణం చేరుకున్న సీతక్కకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం ఈవో రమాదేవి శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డుప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. సీతక్క వెంట భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



# 31న జర్నలిస్ట్ ల చలో హైదరాబాద్

**-రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి**

**-జర్నలిస్టులకు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి పిలుపు**

ఖమ్మం మే29, ప్రభాత వార్త :

ఈనెల 31న హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో జరిగే టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్ ) 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. టియుడబ్ల్యూ జే (టి జే ఎఫ్ ) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టుల కృషి మరువలేనిదాన్ని, జర్నలిస్ట్ యూనియన్ గా ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలను హైదరాబాద్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు లో పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల



సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని, అందులో భాగంగా పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జే ఎఫ్ ) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి క్రిషా అశోక్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, నాయకులు పొన్నె బోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, మోహన్ ,సాయి, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న మేళ్లచెరువు

ఖమ్మం కార్పొరేషన్, మే 29 ప్రభాత వార్త.



ఖమ్మం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్లచె రువు వెంకటేశ్వరరావు తన మానవత్వాన్ని మరోసారి ప్రదర్శించారు. కల్లూరు పట్టణం మధిర రోడ్డుకు చెందిన 62 ఏళ్ల కంచర్ల పుల్లారావు ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, వెరికోస్ వేయిన్స్ శస్త్రచికిత్స చేయించుకొని బాధపడుతున్నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని తన చాంబర్లో చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావును కలిసి తన పరిస్థితిని వివరించుకున్నాడు. వెంటనే ఆర్థికసాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు. ఈ ఘటనపై పలువురు మేళ్లచెరువు వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. సమాజంలో మానవత్వానికి జీవం పోసే ఈ విధమైన చర్యలు అందరికీ ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

# గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి దిష్టి బొమ్మ దగ్ధం

**విద్యార్థులను బాత్రూంలను క్లీన్ చేసుకోవాలని చెప్పడం సిగ్గుచేటు**

**పి డి ఎస్ యు మండిపాటు**

ఖమ్మం విద్యా విభాగం మే 29, ప్రభాత వార్త:

సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర సెక్రటరీ అలుగు వర్షిణి గురుకుల విద్యార్థులు పై అనుచిత వాక్యాలను నిరసిస్తూ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి దిష్టి బొమ్మ ని మున్సిపాలిటీ సెంటర్ నందు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ పేదవిద్యార్థులను బాత్రూంలు క్లీన్ చేసుకోవాలని, వంట చేసుకోవాలని, ఊడ్చుకొని తూడ్చుకోవాలని ఒక ఐఏఎస్ అధికారి గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యలు పి డి ఎస్ యూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా పిల్లల పక్షనా తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలకు షోకాజ్ నోటీస్ ఇస్తారా? 40 సంవత్సరాల సోషల్ వెల్ఫేర్ గురుకుల చరిత్రలో ఇంతటి మానవత్వం లేని సెక్రటరీని ఎక్కడ కూడా చూడలేదని వారి పై మండిపడ్డారు. దళిత విద్యార్థుల కు మెరుగైన విద్యా అందించడం అంటే మీ ప్రభుత్వం హయాంలో సోషల్ వెల్ఫర్ దళిత విద్యార్థులను అవమానం పరచడమేనా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత ఉపా ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు లను వారు ప్రశ్నించారు. గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నప్పటికి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం కాకుండా టాయిలెట్స్ కడిగితే తప్పు ఏంటీ అని గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి దళిత విద్యార్థులను అవమానం పరిచేలా మాట్లాడటం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ తొలగించాలని రేవంత్ రెడ్డి ని దళిత ముఖ్యమంత్రి భట్టి




విక్రమార్క ని వారు డిమాండ్ చేశారు. దళిత విద్యార్థుల పై గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి ఇలాంటి వాక్యాలు చేస్తా ఉంటే ప్రభుత్వ మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని అలాగే గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని తక్షణమే ఆమెను విదుల నుండి తొలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు యశ్వంత్, సందీప్ ,ప్రాణవ్, ప్రసాద్, పేరాల వెంకటేష్, జీవన్, మాజీ రాష్ట్ర నాయకులు మురళి, జిల్లా నాయకులు తిమ్మిడి. రఘు, నసీర్ ,అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా సింగరేణి క్వార్టర్స్ నిర్మాణాలు...

**అధునాతన సౌకర్యాలతో నిర్మాణాలు....**

**ఎం బి బ్లాక్ లు నాలుగు, ఎం ఏ బ్లాక్ నాలుగు....**

**18 ఎకరాల్లో 81 మందినివాసాలకు క్వార్టర్లు....**

**80 నిర్మాణాలు పూర్తి....**

సత్తుపల్లి మే 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రానికి సత్తుపల్లి సింగరేణి గనులు తల మానికంగా నిలిచాయ నుటలో అతిశయోక్తి లేదు. సింగరేణి సంస్థ యాట నిర్దేశించిన లక్ష్యాన్ని ఉద్యోగులు కార్మికులు ఐక్యంగా పనిచేస్తూ టార్గెట్ ను పూర్తి చేస్తూ అవార్డులు అందుకోవడంలో సత్తుపల్లి సింగరేణి సంస్థ పేరుగాంచింది. ప్రతి సంవత్సరం 14 మిలియన్ల టన్నుల బొగ్గును ఉత్పత్తిని సాధిస్తూ రికార్డు సృష్టిస్తుంది. ప్రతి ఏట బొగ్గు ద్వారా 2500 కోట్ల రూపాయల ఆదాయాన్ని సంస్థకు సమకూరుస్తుంది. బొగ్గు లక్ష్యాలు సాధించటం తో పాటు సంస్థకు పెద్ద ఎత్తున ఆదాయాలు సమకూర్చున్న ఉద్యోగులకు మోలిక సదుపాయాలతో నివాస గృహాలు నిర్మించాలని సంకల్పంతో బాధ్యతతో సింగరేణి సంస్థ ముందుకు వచ్చింది.



మంచినీటి ట్యాంక్

**50 కోట్లతో క్వార్టర్స్ నిర్మాణాలు....**

సత్తుపల్లి జేవిఆర్ కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అన్ని మోలిక సదుపాయాలతో నివాసాలం నిర్మించేందుకు సింగరేణి సీఎండి బలరాం నాయక్ ఆదేశాలు మేరకు మండలంలోని కిష్టారం గ్రామ సమీపంలో 54 ఎకరాల సింగరేణి భూమి ఉన్నప్పటికీ 18 ఎకరాల విస్తీర్ణంలో రూ 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 81 మంది నివాసయోగ్యానికి గాను కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆధ్వర్యంలో సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ ఎస్సీ సివిల్ ఏ రవికుమార్ ల పర్యవేక్షణలో క్వార్టర్స్ నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. జనరల్ మేనేజర్( జీఎం ) ప్రాజెక్ట్ ఆఫీసర్లు కు,సింగరేణిలో ఏవిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు నిర్మిస్తున్న ఈ అదునాతనమైన క్వార్టర్స్ లో 33 అడుగుల విశాలమైన వేడల్పుతో మూడు కిలోమీటర్ల మేర 10 రోడ్లు, డ్రైన్స్, క్వార్టర్స్ చుట్టూ ప్రహరీ గోడ, త్రాగునీటి కొరకు రెండు లక్షల 50వేల లీటర్ల కెపాసిటీ గల హై లెవెల్ ట్యాంకు, షాపింగ్ కాంప్లెక్స్,సబ్ స్టేషన్, ఫిల్టర్ బెడ్స్,క్లబ్ హౌస్, స్టెయిన్లెస్, రైనింగ్, తదితర అన్ని క్వార్టర్స్ కు మోలిక సదుపాయాలతో సివిల్ ఇంజనీరింగ్ అధికారులు ఏజీఎం సిహెచ్ రామకృష్ణ,



నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఏ బ్లాక్ బిల్డింగ్

ఎస్ ఈ ఏ రవికుమార్ పర్యవేక్షణలో క్వాలిటీలో ఎక్కడా రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు 80 శాతం పూర్తి అయ్యాయి.

**ఎంబి బ్లాకు నాలుగు, ఎంఏ బ్లాక్ నాలుగు నిర్మాణాలు...**

18 ఎకరాల విశాలమైన విస్తీర్ణంలో ఎంబి బ్లాక్ నాలుగు క్వార్టర్స్, ఎంఏ బ్లాక్ నాలుగు క్వార్టర్స్, తో రోల్ మోడల్ గా అన్ని మోలిక సౌకర్యాలతో నిర్మిస్తున్నారు. జనరల్ మేనేజర్ కు ప్రత్యేక బంగ్లా, సింగిల్ బ్లాక్ క్వార్టర్స్ లో ప్రాజెక్ట్ అధికారులు నివాసాలు ఉండటానికి నిర్మించారు.

ఎంఏ నాలుగు బ్లాకుల్లో, 7 యూనిట్లలో 28 కుటుంబాలు సీనియర్ అధికారుల నివాసం ఉండటానికి, ఎంబి నాలుగు బ్లాకుల్లో ఒక్కో దాంట్లో కింద నలుగురు, పైన 8 మంది చొప్పున మొత్తం 48 కుటుంబాలు జూనియర్ మిడిల్ అధికారుల నివాసం ఉండటానికి సకల సౌకర్యాలతో టైల్స్, గ్రానైటు, ప్లాట్ ఫారాలు, కిచెన్, అన్ని అంగులతో సివిల్ ఇంజనీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన గుత్తేదారుతో 80 శాతం నిర్మాణాలు పూర్తి చేయించారు. మిగిలిన 20 శాతం పనులు త్వరలో పూర్తి చేస్తామని సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ ప్రభాత వార్తతో గురువారం చెప్పారు.



నిర్మాణాలు పూర్తి చేసుకున్న బి బ్లాక్ బిల్డింగ్

# ఆవిర్భావ వేడుకలకు లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఇందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఏరియా అధికారులతో కలిసి పరిశీలించారు. జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు పెద్దఎత్తున సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు, పరిసరగ్రామాల ప్రజలు తరలిరానున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా తగినన్ని కుర్చీలు ఏర్పాటుచేయాలని, లైటింగ్‌తో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా గుర్తింపు సంఘం నాయకులు వై.రాంగోపాల్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, డీవైఎస్ఈ ప్రవీణ్‌కుమార్, సర్వే ఆఫీసర్ నబీ, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

**- స్టాల్స్ ఏర్పాటుకు ధరఖాస్తుల ఆహ్వానం**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తినుబండారాలు, వివిధ రకాల వ్యాపారవర్గాల స్టాల్స్‌ను కంపెనీ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటుచేసుకునేందుకు ఆసక్తిగల వ్యాపార వర్గాల వారు ధరఖాస్తు చేసుకోవాలని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5గంటలలోగా పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్ నందు అందజేసి తమ పేర్లు నమోదుచేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆగ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి న్యాయం చేయాలి

**- మణుగూరు అఖిలపక్ష రాజకీయపార్టీల నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి న్యాయం చేయాలని మణుగూరు అఖిలపక్ష రాజకీయపార్టీల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో అఖిలపక్ష రాజకీయపార్టీల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మణుగూరుఓసీలో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల వలన రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల్లో ప్రజలు ఎన్నోరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బ్లాస్టింగ్ వలన ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, దుమ్ముధూళితో అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలను ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులదేనన్నారు. ఏకపక్షంగా ప్రజాభిప్రాయం లేకుండా బలవంతంగా మణుగూరుఓసీ విస్తరణ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులు ఆ రెండు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కన్వీనర్ సరెడ్డిపుల్లారెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఇఫ్టూ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివసైదులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**- బీఆర్ఎస్ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**




స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణభవన్ నందు జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రప్రభుత్వం యొక్క డొల్లతనం బయటపడుతుందని, వచ్చేనెలలో, ఆపైవచ్చేనెలలో ఎన్నికలు నిర్వహిస్తామంటూ పబ్బంగడుపుతుందన్నారు. ఎన్నో అబద్దాలు చెప్పి గద్దెనెక్కి అమలుకాని 420హామీలిచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాలని, లేనిపక్షంలో ప్రజలు తగినబుద్ది చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేర్పుల సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నర్సింహారావు, యడవల్లి వెంకటయ్య, తాతారమణ, వడ్లూరి రాంబాబు, కంబంపాటి శ్రీను, దాసరి వెంకన్న, బోశెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రవి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**

2025-26 విద్యాసంవత్సరానికి గాను మణుగూరు ప్రభుత్వ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో ప్రథమసంవత్సరంలో అడ్మిషన్ల కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకళాశాల ప్రిన్సిపాల్ బి.రవి తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇటర్మీడియట్ ద్వితీయసంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరం బీఎస్సీ, బీకాం, బీఏలలో చేరేందుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కళాశాలలో ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

## పదోన్నతి సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఏజీఎం (సివిల్)గా పనిచేస్తున్న డి.వెంకటేశ్వర్లు జీఎం(సివిల్)గా పదోన్నతిపై కొత్తగూడెం వెళుతున్న సందర్భంగా గురువారం సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ మంగీలాల్, కుంటా రవి, జి.నాగేశ్వరరావు, కె.గురుమూర్తి, వి.శంకర్, ఎం.సాంబశివరావు, బి.సాయికుమార్, ఏ.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు డయల్‌యువర్ డీఎం

**- మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**



నేడు మణుగూరు ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో డయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు మణుగూరు ఆర్డీసీ డిపోపరిధిలో గల మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా 9959225963 నెంబరుకు ఫోన్‌చేయాలని డిపోమేనేజర్ తెలిపారు.

## యాంత్రికశక్తి ముఖ్యం

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**



యంత్రాల సద్వినియోగంతో సత్ఫలితాలు వస్తాయని, శ్రామికశక్తితో పాటు యాంత్రికశక్తి కూడా ఎంతో ముఖ్యమని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరుఓసీ ఎస్అండ్‌డీ సెక్షన్‌లో రూ.1.72కోట్ల వ్యయంతో కొనుగోలుచేసిన షావల్ యంత్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంస్థ నిర్ధేశించిన వార్షిక లక్ష్యాన్ని సాధించాలంటే యంత్రాల పనిగంటలను పూర్తిస్థాయిలో సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(స్టోర్స్) రామకృష్ణ, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్‌రావు, సీనియర్ ఇంజనీరు కిషన్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, వెల్ఫేర్‌ఆఫీసర్ సాయిశ్వేత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ జేఏసీ ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 :**

ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించాలనే ప్రయత్నాన్ని నిరశిస్తూ తెలంగాణ పవర్‌ఎంప్లాయిస్(టీజీపీవీ) జేఏసీ ఆధ్వర్యంలో బీటీపీఎస్‌లో గురువారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించడాన్ని నిరశిస్తూ పలు నినాధాలతో ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈఏ రాష్ట్ర అదనపు కార్యదర్శ బి.రవిప్రసాద్, టీఎస్ పీఏఈఏ రీజనల్ సెక్రెటరీ రవితేజ, సాయిరాం, వి.ప్రసాద్, డి.కృష్ణ, వెంకట్రామ్, వీరస్వామి, రామచందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి వైద్యులూ.. మీ సామర్థ్ధం నిరూపించుకోండి

**- చిన్నచిన్న వ్యాధులకు మన వద్దే వైద్యం చేయండి**

**- సింగరేణి వైద్య విభాగానికి ఏటా 400 కోట్ల వ్యయం**

**- అన్ని కేసులను రిఫరల్ కి పంపితే ఇక మన నైపుణ్యత ఏమిటి?**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎండీ బలరాం**



కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదు అని సింగరేణి వైద్య శాఖ పై ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు. గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ సమాచారం కోసం బెదిరించే వారిని లెక్క చేయవద్దు

**- గోప్యత గల కంపెనీ డాక్యుమెంట్లను బయటి వారికి ఇస్తే కఠిన చర్యలు**

**- బెదిరింపులకు, ఒత్తిడికి గురి చేసే వారి సమాచారం యాజమాన్యానికి తెలియజేయండి**

**- సింగరేణి ఉద్యోగుల అధికారులకు సింగరేణి డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్ ) సూచన**



కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థకు సంబంధించిన గోప్యనీయ సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు కంపెనీ ఉద్యోగులని, అధికారులని బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెలుస్తోందని, ఇటువంటివారు ఏ స్థాయిలో ఉన్న వారైనా లెక్క చేయాల్సిన అవసరం లేదని, కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని, కానీ డాక్యుమెంట్లను కానీ ఇతరులెవ్వరికీ ఇవ్వకూడదని సంస్థ డైరెక్టర్ పి పి అండ్ పర్సనల్ వెంకటేశ్వర్లు గురువారం నాడు ఒక సర్క్యులర్ లో పేర్కొన్నారు. కీలకమైన శాఖల్లో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని, గోప్యత పాటించాలని, బయటి వ్యక్తుల బెదిరింపులు లేదా ఒత్తిడులకు లోనై, కీలక సమాచారాలను, డాక్యుమెంట్లను ఇతరులకు అందజేయడం దుష్ప్రవర్తనగా భావించటం అవుతుందని హెచ్చరించారు. ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గోప్యత గల సమాచారం కోసం డిమాండ్ చేస్తూ, ఒత్తిడి చేసే వ్యక్తుల సమాచారాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, ఈ విధంగా ఫిర్యాదు చేసే వారి సమాచారం బయటకు వెల్లడి కాకుండా కంపెనీ జాగ్రత్త వహిస్తుందని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక తర్వాత కూడా ఎవరైనా కంపెనీ యొక్క కీలకమైన, గోప్యనీయ సమాచారాన్ని బయటకు వెల్లడించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు. అలాగే కంపెనీలో వివిధ కింది శాఖల నుండి పై శాఖల వారికి పంపించే నోట్ ఫైల్స్, ముఖ్యమైన పత్రాలను అత్యవసర సందర్భంలో కంపెనీ మెయిల్ ద్వారా పంపించవచ్చని, కానీ వాట్సాప్ ద్వారా మాత్రం పంపించకూడదని మరొక సర్క్యులర్ లో డైరెక్టర్ పా హెచ్చరించారు. వాట్సప్ ద్వారా పంపిస్తున్న సమాచారం ఇతరులకు లీక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి దీనిని కంపెనీ నోట్ ఫైల్స్, సమాచార ఫైల్స్ పంపించడానికి వినియోగించవద్దని ఆయన ఆదేశించారు.

## ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బండి ఉపేందర్ కుమార్తెను ఆశీర్వదించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లి బాబు



కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితా పురం గ్రామానికి చెందిన కాంగ్రె స్ నాయకులు బండి ఉపేందర్ సుజాతల కూతురు.చి.హాసిని పుష్పాలంకరణ వేడుక కార్యక్ర మం స్థానిక ఫంక్షన్ హాల్ లో గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రా ష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యు లు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయ కులు షేక్ పతే మహమ్మద్, మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముచ్చటిం చిన వారు అర్హులైన నిరుపేద లందరికీ దశలవారీగా ఇందిర మ్మ ఇండ్లు మంజూరు అవుతా యని, ప్రతి ఒక్కరూ భూభార తి కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకోవాలని, రాజీవ్ యువ వికాసం అర్హులైన వారికి మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ కస్తూరి బాయ్,మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, బండి లక్ష్మీ నర్సు, సామినేని మోహన్ రావు, చల్ల పెద్ద మల్లయ్య వల్లం కొండ బ్రహ్మం, జక్కం పూడి వెంకటేశ్వర్లు,పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, అంబడిపూడి సత్యం, పల్లె వెంకట రాములు, బత్తుల ఏడుకొండలు, చల్ల చిన్న మల్లయ్య, మద్దిని రమేష్



బాబు, దొడ్ల వేణు,దిండిగల శబరినాథ్ తదితరులు పాల్గొ న్నారు.

# దుక్కులు సిద్ధం చేయడంలో రైతన్న బిజీబిజీ

**- అనుకూలమైన వర్షాల కోసం ఎదురుచూపు**

**- ఇప్పటికే అందుబాటులో ఎరువులు, విత్తనాలు**



కారేపల్లి మే 29 ప్రభాతవార్త :



ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాలు సానుకూలంగా పడుతుండటంతో వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. మండలంలోని అన్ని ప్రాంతాల్లో రైతులు మెత్త పంటల సాగుకు సిద్ధమయ్యారు ప్రతి సంవత్సరం 18 వేల ఎకరాలకు పైగా మెట్ట పంటలు సాగు చేస్తారుప్రధానంగా పత్తి, మిర్చి, మొక్కజొన్న, పెసర మండల సాగుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. సరైన వర్షాలు కురిస్తే అదును మీద విత్తనాలు వేసేందుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే మెట్ట ప్రాంతాల్లో దుక్కులు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు సాగు బాటలో రైతులకు చేదోడుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నది. వ్యవసాయంలో మందులు, రసాయనాల వాడకం పెరిగిపోతుండటంతో రైతులకు ఆర్థిక భారంతో పాటు భూమి సారాన్ని కోల్పోతోంది. భూమికి జీవం పోసి కాపాడుతూ పంటలు పండించాల్సిన ఆవశ్యకత ఉంది. భూసారం ఆధారంగా ఎరువుల వినియోగంతో పాటు పంట సాగు చేయడం లాభదాయకమని వ్యవసాయాధికారులు చెబుతుంటారు. మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సాగు ప్రారంభమవుతున్నా అధికారులు మాత్రం భూసార పరీక్షలు నిర్వహించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పొలాల్లో సూక్ష్మధాతువుల స్థితిగతులు తెలియని పరిస్థితుల్లో రైతులు ఎక్కువ మొత్తం ఎరువులు వినియోగిస్తూ ఆశించిన మేర దిగుబడులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రైతు వేదిక కేంద్రాల ద్వారా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడుల కోసం పంటల మార్పిడి విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రధానంగా సాగు చేస్తున్న భూముల భూసారాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు జింకు లోపం నివారణకు ప్రభుత్వం అందిస్తున్న జింకు సల్ఫేట్ను చేలల్లో వినియోగిస్తే మేలు జరుగుతుందని తెలిపారు ఆహార పంటలకు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను 4:2:1 నిష్పత్తిలో వినియోగిస్తే సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారం పెరుగుతుందన్నారు భూమిలోని క్షార గుణాన్ని తగ్గించేందుకు పచ్చిరొట్ట ఎరువుల పెంపకమే నివారణ మార్గమని పచ్చిరొట్ట ఎరువులు వాడితే చాలావరకు సూక్ష్మ పోషకాల లోపాలు రావని తెలిపారు రసాయన ఎరువులు వాడకపోతే సేంద్రియ కర్బనం పెరుగుతుందని తెలిపారు. భూమి గుల్లబారి మిత్ర పురుగులు ఎక్కువగా వృద్ధి చెందుతాయని. పెట్టుబడి తగ్గుతుందని పేర్కొన్నారు

# ఎన్‌టిఆర్ పుట్టుకే ఓ అద్భుతం.!

**- ఆయన పథకాలు నేటికి ఆదర్శం**

**- ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణలో మంత్రి తుమ్మల**

**దమ్మపేట, మే 29, ప్రభాతవార్త:**





దివంగత ఎన్‌టిఆర్ పుట్టుకే ఓ అద్భుతమని, రాజకీయాల్లో ఎన్‌టిఆర్ సృష్టించిన పార్టీ ప్రజల కోసం, ఈ రాష్ట్రం కోసం పనిచేసింది అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రం దమ్మపేటలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ ఎన్‌టిఆర్ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఉన్న ఎన్‌టిఆర్ సంక్షేమ పథకాలు పక్కన పెట్టి పరిపాలించే శక్తిగాని, ధైర్యం గాని, సాహసం గాని ఏ పార్టీకి లేకుండా ఆయన పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఎన్‌టిఆర్ నోటివెంట నుండి వచ్చిన ఆణిముత్యాలాంటి పేద, బడుగు వర్గాల కోసం, రైతుల కోసం ఆయన నిర్ణయాలు నేటికి కొనసాగుతున్నాయని అన్నారు. ఆరోజు రూ.2కే బియ్యం ఇచ్చి నిరుపేదలు రెండు పూటల కడుపునిండా అన్నం తినేభాగ్యాన్ని, ఇళ్ళు లేని నిరుపేదలకు పక్కా గృహాలు, విద్య కోసం, వైద్యం కోసం, ఈ రాష్ట్రంలో నీటి పారుదల కోసం అనేక కార్యక్రమాలు ఆయన పదవీకాలంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన మహానుభావుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. అటు గోదావరి కృష్ణా జలాలతో బీడు భూములు పండిరపచేసిన గొప్ప దార్శనికుడు ఎన్‌టిఆర్ అని పేర్కొన్నారు. ఆ మహానుభావుడి పుట్టకే ఒక అద్భుతం, ఆయన జీవితమే ఒక ఆదర్శం, ఆయన ఒక మానవతామూర్తి అని అన్నారు. ఇప్పటికి ఏ పార్టీలో ఏ నాయకుడు కొనసాగిని వాళ్ళు టిడిపి నుండి వచ్చినవారే ఉంటారని తెలిపారు. ఇది ఆయన పుణ్యం, ఆయన నిబద్ధత, ఆయన ఆదర్శవిధానాలను ఆకలింపుచేసుకొని పేదలకోసం, బడుగు వర్గాల కోసం పనిచేస్తూ నేటికి రాజకీయాల్లో కొనసాగుతున్నారని అది ఎన్‌టిఆర్ గొప్పతన మని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఆయన తయారు చేసిన సంతతే ఈ రాజకీయాల్లో స్థిరంగా మనగలుగుతుందని అన్నారు. మేము పార్టీలు మారినా వీళ్ళు ఎన్‌టిఆర్ బిడ్డలు అని మమ్ముల్ని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. నా యొక్క ఆశయం గోదావరి జలాలు ఈ ప్రాంతానికి రావాలనేది నా ధ్యేయమని అన్నారు. భూగర్భజలాలు పెరగాలంటే గోదావరి తల్లి మన భూములకు రావాలి దానిని సాధిస్తానని అన్నారు. ఎన్‌టిఆర్ ఇచ్చిన స్ఫూర్తి, శక్తి, అవకాశాల ద్వారా నేను 43ఏళ్ళుగా ఎన్‌టిఆర్, మీరు అవకాశం ఇచ్చారని మీ యొక్క మనోభావాలకు తగ్గట్టుగా నేను పనులు చేస్తానని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు, పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్, టిడిపి రైతు సంఘ నాయకులు గడ్డిపాటి సత్యం, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర, దమ్మపేట మండల టిడిపి అధ్యక్షులు ఎండి వలీపాషా, సొసైటీ ఉపాధ్యక్షులు కట్రం ఎర్రప్ప, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, రావు గంగాధర్‌రావు, ఎర్రగొర్ల రాధాకృష్ణ, పోతినేని శ్రీరామ వెంకట్రావు, రాయల సూరిబాబు, కూకలకుంట సురేష్, భోగి సత్యం, నాయుడు వీరాస్వామిములకలపల్లి మండల టిడిపి అధ్యక్షులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ కళాశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం



**అశ్వారావుపేట రూరల్, మే 29, ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఎస్సీ ఎస్టీ విభాగం వారు ప్రముఖ కోచింగ్ సంస్థ అయినటువంటి 2టైం ఇన్స్టిట్యూట్ వైజాగ్ సంస్థ వారు క్యాట్ (సిఎటి కంబైన్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ) పరీక్షకు ఎలా తయారవ్వాలనే అంశంపై గురువారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. వైజాగ్ 2టైం ఇన్స్టిట్యూట్ నుండి ట్రైనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీసోనింగ్ , వెర్బల్ ఎబిలిటీ, రీడిరగ్ కాంప్రహెన్షన్ అంశాలలో శిక్షణ నిర్వహించారు. శిక్షణ అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమకు ఏంతో ఉపకరించిందనీ, క్యాట్ పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలో మీరింత అవగాహన పెరిగిందని అన్నారు. విద్యార్థులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగించుకున్నందుకు కళాశాల అసోసియేట్ డీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏజీబీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. బోధనా సిబ్బంది డాక్టర్ నీలిమ, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోతినేనికి మంత్రి తుమ్మల పరామర్శ



**దమ్మపేట రూరల్, మే 29 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతినేని వెంకట్రావును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చ నాగేశ్వరావు, లతో కలిసి గురువారం పరామర్శించారు. పోతేనేని వెంకటరావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దమ్మపేటలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దమ్మపేటలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణలో పాల్గొన్న అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చ నాగేశ్వరావు లతో కలిసి నేరుగా పోతినేని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ ఎల్లిన రాఘవరావు, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కెవి. సత్యనారాయణ, ఎర్ర వసంతం, దొడ్డ ప్రసాద్, రావు గంగాధర్ రావు, పగడాల రాంబాబు,మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్రం స్వామి, వలి పాషా, గడ్డిపాటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# సాకారం కానున్న సొంతింటి కల

**దమ్మపేట రూరల్ మే 29 ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం కానుందని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోదిలి జ్యోతి అన్నారు. గురువారం మండల పరిధిలోని శ్రీరాంపురం పంచాయతీ సరోజినీ పురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులకు ముగ్గుపోసి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ నాయకత్వంలో అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. ప్రతి పేద వారి సొంత ఇంటి కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.సొంతింటి నిర్మాణంతో ప్రతి పేద కుటుంబంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు అండగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.



సందర్భంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు, నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈ రాము, పంచాయతీ కార్యదర్శి సరిత, నాగమణి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్యప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేణు రెస్టారెంట్‌కు అరుదైన గౌరవం

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 ః**




పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మణుగూరులో ఎన్నోఏళ్లుగా పరిసరగ్రామాల ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వేణు రెస్టారెంట్‌కు అరుదైన గౌరవం లభించింది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ టీవీఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో భాగంగా మణుగూరులోని వేణు రెస్టారెంట్‌కు ఫుడ్ ఫ్యూజన్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా దస్పల్లా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా వేణు రెస్టారెంట్ అధినేత లక్కం లక్ష్మీనారాయణ ఫుడ్‌ఫ్యూజన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తమ రెస్టారెంట్‌కు వచ్చిన అవార్డు ఎంతో మంది ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. తమకు ఈ అవార్డు అందజేసిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి ఆస్పత్రిలో కొత్తపరుపులు ఏర్పాటుచేయాలి

**- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎంకు టీబీజీకేఎస్ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే29 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో ఉన్న బెడ్స్‌కు కొత్తపరుపులు ఏర్పాటుచేయాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఏరియా బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ఇమ్రాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడెంలో వైభవంగా ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

**- సాంప్రదాయబద్ధంగా పూజలు, హోమాలు, యాగశాల ప్రవేశం**

**కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:**





కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో నూత నంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి,ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట వేడుకల మహోత్సవంలో భాగంగా తొలి రోజు మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఉప్పల సాగర్ శర్మ ఆ ధ్వర్యంలో గురువారం వేదమంత్రోచ్చరణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబం ధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపా స్థాపన, వాస్తు పూజ, మండపారాధన వం టి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిం చారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదం ను అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ అభ యాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ దాత దిరిశాల నరేష్ చౌదరి, స్వాతి దంప తులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త

**- నకిలీ విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు**

**- ఎస్సై బి.సాయికుమార్, ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:**





కామేపల్లి మండలం లో పలు విత్తన దుకాణాలను స్థానిక టాస్క్ ఫోర్స్ బృందం గురువారం తనిఖీ చేశారు. ఎస్సై బి.సాయి కుమార్ ఏ వో బి.తారా దేవి డీలర్లకు పలు సూచ నలు చేశారు.డీలర్లు విధిగా రిజిస్టర్లను అ ప్డేట్ చేయాలని,స్టాక్ బోర్డ్స్ ప్రదర్శించాల ని కోరారు.విత్తన పాకెట్లపై ధరలు,గడువు కాలం,విత్తనాల నాణ్యతతో పాటు స్టాక్ రికార్డులను పరిశీలించారు.నకిలీ విత్తనా లు అమ్మితే దుకాణాల లైసెన్స్ లు రద్దు తో పాటు పీడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.రైతులు రశీదు లే కుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దని అన్నారు.విత్తన డీలర్ లు అందరూ సీడ్ యాక్ట్ 1966 కు లోబడి వ్యాపారం చేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమములో విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలి

**- నిరుద్యోగంతోనే చెడు వ్యసనాల వ్యాప్తి**

**- డీవైఎఫ్ఐ నేత చింతల రమేష్**

**- కారేపల్లిలో డీవైఎఫ్ఐలో చేరిన యువకులు**

**కారేపల్లి మే 29 ప్రభాతవార్త:**



యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించినప్పుడే దేశా సమగ్రాభివృద్ధి సాధ్యమని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు. గురువారం కారేపల్లిలో డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తలసమావేశం జరిగింది. ఈసమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగం దేశాన్ని పీడిస్తుందని, పాలకుల విధానాలతోనే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. యువకులకు ఉద్యోగ, ఉపాధీ అవకాశాలు కల్పించక పోవటంతో వారు చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకుంటున్నారన్నారు. ఒక యువకుడు ఆగమైతే దానిప్రభావం ఆ కుటుంబంమీదనే కాకుండా సమాజం మీద పడుతుందన్నారు. నేడు యువత డ్రగ్స్, మద్యం, అన్కలైన్ బెట్టింగ్, నీలిచిత్రాల కు బానిసలుగా మారుతున్నారన్నారు. డీవైఎఫ్ఐరక్తదానం, శ్రమదానం, బాధితులకు అండగా పోరాటాలు, యువత ను చైతన్యం చేసి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేయటంలో ముందుందన్నారు. యువత పెడత్రోవపట్టటం దేశానికి ప్రమాదరకమని గుర్తించిన డీవైఎఫ్ఐ యువతను చైతన్యం చేసి యటానికి ఈనెల 30 తేది నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చెడు వ్యవసనాలు వద్దు ఉద్యమాలే ముద్దు అనే నినాదంతో సైకిల్ యాత్రను నిర్వహిస్తుందన్నారు. ఈ సైకిల్ యాత్ర కారేపల్లికి జూన్ 2న రానుందని తెలిపారు. సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

**- డివైఎఫ్ఐలో చేరిన యువకులు**

డీవైఎఫ్ఐ చేస్తున్న సేవ దేశభక్తియుత కార్యక్రమాలకు ఆకర్షిత్కులైన సింగరేణి మండలానికి చెందిన 20 మంది యువకులు ఆదేర్ల వినయ్, గడ్డం దిలీఫ్, భరత్, నరేష్ ఆధ్వర్యంలో గురువారం డీవైఎఫ్ఐలో చేరారు. వారికి డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ కండువాలు కప్పి అహ్వానించారు. యువతకు వెన్నంటే ఉండి వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.

# రిజర్వాయర్ రోడ్డు వెడల్పు తగ్గించడం ఏమిటి?

**26 అడుగుల రోడ్డు పర్యాటక కేంద్రానికి ఎలా సరిపోతుంది**

**ఆందోళనకు సిద్ధమవుతున్న అఖిలపక్షం**



వైరా,మే29,ప్రభాతవార్త: వైరా రిజర్వాయర్ వెళ్లే పర్యాటక కేంద్రం రోడ్డును 26 అడుగులుగా నిర్మాణం చేపట్టడం వలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ప్రారంభమవుతుంది. అసలు 26 అడుగుల రోడ్డు ఎవరి కోసం చేస్తున్నారు. భవిష్యత్తులో పర్యాటక కేంద్రానికి ఈ రోడ్డు ఎలా సరిపోతుంది. రోడ్డు కుదించడం వెనక ఆంతర్యం ఏమిటి అనేది కూడా ఇప్పుడు ప్రతినోటా చర్చనీయాంశంగా మారింది. 60 అడుగులు రోడ్డు నిర్మాణం కోసం గతంలో అఖిలపక్షాలు ఆందోళన చేసిన సందర్భాలు లేకపోలేదు. ఇప్పుడు 26 అడుగుల రోడ్డు నిర్మాణం పట్ల మరోసారి ఆందోళన చేసేందుకు అఖిలపక్ష పార్టీలు సిద్ధమవుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# చెడు వ్యసనాలపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర

**- డివైఎఫ్ఐ వైరా పట్టణ కార్యదర్శి నాగుల్‌పాషా**

**వైరా,మే29,ప్రభాతవార్త:**



చెడు వ్యసనాలు వద్దు పోరాటే ముద్దు అనే నినాదంతో మే30న ఎర్రుపాలెం మండల జమలాపురంలో సైకిల్ యాత్ర ప్రారంభం కానుంది. స్థానిక వైరా పట్టణ ప్రచారంలో భాగంగా ఈ నెల30వ తారీఖున ఎర్రుపాలెం మండలం జమలాపురంలో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటూ, అదేవిధంగా యువతను గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్స్, చెడు వ్యసనాలు నుండి కాపాడేందుకు, చైతన్యం చేసేందుకు ఖమ్మం జిల్లావ్యాప్తంగా 200 గ్రామాలు సైకిల్ యాత్రకి సిద్ధమవుతూ ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతపై నిర్లక్ష్యం ధోరణి కూడా విడనాడాలని ఖమ్మం జిల్లావ్యాప్తంగా అర్హులైన యువత యువకులు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ బృందం జూన్8న వైరా టౌన్‌లోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని వైరా మండలంలో ఉన్న యువితీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

**- కమీషనర్ వేణు**

**వైరా,మే29,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా జూన్2వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేది వరకు వంద రోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కాల్వలు పూడికతీయుట, రోడ్లను శుభ్రపరుచుట, మొక్కలను నాటుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకొనుట, ఇంటింటికి మొక్కలు పంఇపణీ చేయుట, వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట వంటి ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించి వంద రోజులు యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేయాల్సిందిగా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు సిబ్బందితో సమావేశం నిర్వహించాఉ. ఈ సమావేశంలో మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహామూర్తి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి.వెంకట్రావు, జూనియర్ అకౌంటెంట్ సుధీర్‌బాబు, శానిటరీ జవాన్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధీకృత డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

పెనుబల్లి, మే 29, ప్రభాతవార్త : పెనుబల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్న విత్తనాల షాప్ లను గురువారం సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వి. శ్రీనివాసరెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి ప్రసాద రాజు, స్థానిక ఎస్.ఐ. కె. వెంకటేష్, సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలంలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని, రాత్రి వేళ ఎవరైనా గోనె సంచుల్లో ప్రత్తి విత్తనాలు తెచ్చి అమ్మితే తీసుకోరాదని, అలాగే హెచ్.టి. ప్రత్తి సాగు చేయుటకు భారత ప్రభుత్వం అనుమతి లేనందున అట్టి ప్రత్తి సాగు చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి వారి గురించి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి పోలీస్ల సహాయంతో అటువంటి అక్రమార్కుల పై పి.డి. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దయచేసి రైతులు అధీకృత డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని హితవు పలికారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు...

సత్తుపల్లి మే 29 ప్రభాతవార్త : పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తీరుపై లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ కె నరసింహ అవగాహన కల్పించారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజులలోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ స్థాయికి లక్ష రూపాయలు గోడల నిర్మాణానికి లక్ష రూపాయలు స్లాబ్ పూర్తయ్యాక రెండు లక్షలు ఇంటి నిర్మాణం పూర్తి అయ్యాక లక్ష రూపాయలు చొప్పున మొత్తం ఐదు లక్షలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయి అని కమిషనర్ నరసింహన్ వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి కొలత ప్రకారం ఇల్లు నిర్మించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్ మున్సిపల్ మేనేజర్ మైసూర్ శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.




# ఏరియాలో ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకుల పర్యటన

రుద్రంపూర్, మే 29 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ కొరకు కొత్తగూడెం జిఎం కార్యాలయమునకు విచ్చేశారు. సెంట్రల్ ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జిఎం (ఒసిపిఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు, రోస్టర్ పాయింట్ వెరిఫికేషన్ సభ్యులు కొత్తగూడెం ఏరియా ఎస్టి ఉద్యోగులకు పదోన్నతుల కు సంబంధించిన రోస్టర్ పాయింట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి రోస్టర్ రూల్ ప్రకారం పదోన్నతులు జరుగుతున్నాయో లేదో అని సంబంధిత అధికారులతో సమీక్షించి రోస్టర్ రిజిస్టర్ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు గారు వారికి కావలసిన అన్నీ వివరాలను అందించారు. ఈ కార్యక్రమములో ఎస్టి కమిటీ చీఫ్ లైసన్ ఆఫీసర్ జిఎం (ఇల్లందు) వి.కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జిఎం (ఒసిపిఎస్) కార్పొరేట్ ఎం. తిరుమల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతుల, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. శౌర్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సంఘమిత్ర, ఏరియా లైజన్ ఆఫీసర్ బి. రామదాసు, ఏరియా ప్రెసిడెంట్ అజ్మీర శ్రీనివాస్, ఏరియా సెక్రెటరి వి.హీరాలాల్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ డి. కిశోర్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# మత్స్యకార మహిళలకు నైపుణ్య శిక్షణ..

- ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట
- మత్స్యశాఖ జిల్లా అధికారి బీ.నాగులు నాయక్

కూసుమంచి, మే 29 (ప్రభాతవార్త) : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కార మహిళలకు జరుగుతున్న విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప, రొయ్యల పచ్చడి తయారీ విధానమ్ము అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం మొదటి రోజు గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్, ఖమ్మం జిల్లాల (6 జిల్లాల) నుంచి 30 మంది మత్స్య కార మహిళలు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ అధికారి బీ నాగులు నాయక్ హాజరై మాట్లాడుతూ..మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకార మహిళలందరూ తప్పకుండా సద్వినియోగపరుచుకొని తమతమ జీవితాల్లో మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకార మహిళలకు అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ పథకాల గురించి మత్స్యకార మహిళలకు సంక్షిప్తంగా వివరించారు. కే. వీరాంజనేయులు శాస్త్రవేత్త (ఫిషరీస్) డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ, పందిరి మామిడి, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ..చేపలతో తయారయ్యే వివిధ రకాల విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళలకు వారి స్వహస్తాల చేత ఫిష్ బాల్స్, చేపల సమోసా, చేపల పాపడ్, చేపల కట్లెట్స్, చేపల లాలీపాప్స్, చేపల బర్గర్స్, చేపల చక్రాలు మొదలగు చేపల విలువ ఆధారిత ఉత్పత్తులను చేయించారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ:.విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప, రొయ్యల పచ్చడి తయారీ విధానమ్ము అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకార మహిళలందరూ సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. చివరిగా విజయ్ లైవ్ ఫిష్ మార్కెట్ ఖమ్మం క్షేత్రస్థాయిలో సందర్శించి వారు క్షేత్రస్థాయిలో అమ్ముతున్న వివిధ రకాల బతికి ఉన్న చేపల మార్కెట్ విలువ గురించి తెలుసుకొని, వారికి ఉన్న వివిధ రకాల సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.








# నియోజకవర్గ సమస్యలు మంత్రులకి వివరించిన ఎమ్మెల్యే...

- సానుకూలంగా స్పందించిన మంత్రులు



సత్తుపల్లి మే 29 ప్రభాతవార్త : సత్తుపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ప్రజలకు కావలసిన వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి జిల్లా కేంద్రమైన ఖమ్మం కలెక్టరేట్లో అధికారులతో గురువారం జరిగిన మంత్రుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు హాజరై చర్చించటం జరిగింది. ఎమ్మెల్యే ప్రతిపాదనలో మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంత్రులు అధికారులతో జరిగిన పలు విషయాలను ఎమ్మెల్యే వివరించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో ప్యాడీ, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస్ మరియు భూ భారతి పై అధికారులతో జరిగిన సమీక్షా సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్క రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రోడ్లు భవనాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఖమ్మం జిల్లా ఎంపీరామ సహాయం రఘురామ్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై పలు విషయాలు చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు రైతు సోదరులు నుండి కొనుగోలు చేసిన ధాన్యం గురించి మరియు మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్ ల సమస్యలు గురించి ఈ సమావేశం లో చర్చించటం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో తడిచిన ధాన్యం ను పూర్తి గా ఆరబెట్టి నా ధాన్యం ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని మంత్రులు తెలియజేశారని వర్షా కాల పంట సమీపిస్తున్న సందర్భంగా అధికారులు రైతులకు విత్తనాలు మరియు ఇతర సహాయం కొరకు జాగ్రత్త గా ఉండాలి అని రాష్ట్ర మంత్రులు తెలియ చేశారని ఎమ్మెల్యే వివరించారు ..ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రక్రియ గురించి ఈ సమావేశం లో చర్చించారని అలాగే రాజీవ్ యువ వికాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, వారి ఎంపిక గురించి జాగ్రత్తలు తీసుకోవాలనిఈ సమావేశం లో మంత్రులు సూచించారని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 2 వ తారీకు నుండి ప్రవేశపెట్టనున్న భూ భారతి రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని దీని గురించి గురించి అధికారులతో చర్చించటం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద వివరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



కల్లూరు, మే 29, ప్రభాతవార్త : కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామంలో గురువారం జరిగిన గొల్లమందల బ్రదర్ కృష్ణ కుమార్తె వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కట్టా అజయ్, మాజీ ఎంపీపీ వీరవల్లి రఘు, మాజీ సర్పంచ్ సింహాల ప్రసాద్ వద్ది, కుసునూరి శీను, పోట్రు కిరణ్, కొంగల లేయం, నలగట్ల రవి, నలగట్ల పంతులు, నలగట్ల ప్రకాశం, గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జండా దిమ్మెను కూల్చేస్తే ప్రతిఘటిస్తాం

**-ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదు**

**-అధికార పార్టీకి అధికారులు తొత్తులుగా మారకండి**

**-విలేకరుల సమావేశంలో మండల బిఆర్ఎస్ నేతలు తీవ్ర హెచ్చరిక**




**నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్తః**

కొత్తకొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన బిఆర్ఎస్ జండా దిమ్మెను అధికారులు కూల్చేందుకు ప్రయత్నిస్తే ప్రతిఘటన తప్పదని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ ఆధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షుడులు డాక్టర్‌నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాతాకుల భాస్కర్, షేక్.హుస్సేన్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజాపాలనగా చెప్పుకునే రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో ప్రతిపక్ష రాజకీయ పార్టీలు తమ పార్టీల జండా దిమ్మెను నిర్మించుకునే స్వేచ్ఛ కూడా లేదా అని వారు ప్రశ్నించారు. తాము ఎవ్వరికి వ్యతిరేకం కాదని, తమ బిఆర్ఎస్ పార్టీ జోలికి కానీ, పార్టీ కార్యకర్తలు, నాయకుల జోలికి కానీ, బిఆర్ఎస్ జండా దిమ్మెలు, జండాల జోలికి వస్తే సహించేది లేదని వారు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావు మహనుభావుడని ఆవిగ్రహన్ని తాము తొలగించాలని చెప్పినట్లు కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వారు ఖండించారు. అధికారం ఎప్పుడు, ఎవ్వరికి శాశ్వితం కాదని, ఆర్అండ్‌బి అధికారులు గుర్తుంచుకోవాలని, అధికార కాంగ్రేస్ పార్టీకి తొత్తులుగా అధికారులు మారవద్దని వారు చెప్పారు. వచ్చే జూన్ 2వ తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు కొత్తకొత్తూరు గ్రామం నందు ఆగ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి రోడ్డుకు ఎనిమిది అడుగుల దూరంలో నూతనంగా నిర్మించిన బిఆర్ఎస్ జండా దిమ్మెను కూల్చేందుకు అధికార కాంగ్రేస్ పార్టీ ఒత్తిళ్ళతో ఆర్అండ్‌బి అధికారులు ప్రయతి స్నుస్తున్నారనే ఆరోపణల నేపధ్యంలో గురువారం కొత్తకొత్తూరు గ్రామంకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్బంగా కొత్తకొత్తూరు గ్రామం నందు నూతనంగా నిర్మించిన బిఆర్ ఎస్ జండా దిమ్మె వద్ద స్దానిక విలేకరులతో వారుపై విధంగా వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ కొత్తకొత్తూరులో నూతనంగా నిర్మించిన పార్టీ జండా దిమ్మెను ఆర్అండ్‌బి అధికారులు కూల్చేయాలని చూసే పక్షంలో ఖమ్మం–కోదాడ వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న రాజకీయ పార్టీల జండా దిమ్మెలు, విగ్రహలు, భవన నిర్మాణాలు కూడా తొలగాంచాల్సి ఉంటుందని వారు చెప్పారు. అందుకు ఆర్అండ్‌బి అధికారులు సిద్దమైతే తమ పార్టీ జండా దిమ్మెను కూడా తొలగించవచ్చని వారు చెప్పారు. ఆవిధంగా కాకుండా అందుకు విరుద్దంగా ఆర్అండ్‌బి అధికారులు ప్రయత్నిస్తే తాము చూస్తు ఊరుకోమని, అన్ని రాజకీయ పార్టీలతో అఖిల పక్షంగా ఏర్పడి పెద్దఎత్తున ఉద్యమిస్తామని వారు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ మంజూర్‌లో నిజమైన పేదవారికి ఇవ్వకుండా అనర్హులకు, అధికార పార్టీ కార్యకర్తలకు, బంధువులకు కట్టబెట్టారని వారు ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల పంపిణీలో ప్రోటోకాల్‌ను విస్మరించి అధికార కాంగ్రేస్ పార్టీ నాయకులే ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను పంపిణీ చేసారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికార కాంగ్రేస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను పరిష్కారించేందుకు పోటీ పడాలి కానీ, జండా దిమ్మెల పై రాజకీయం చేయడం మంచి పద్దతి కాదని వారు హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి వాజిద్, గొలుసు రవి, కమదన ప్రవీణ్, సాగి రామారావు, పగిడిమర్రి అజయ్, కుండా శ్రీనివాసరావు, భాణోత్ శంకర్, చాగంటి మధుసూదన్‌రావు, దేవరశెట్టి లక్ష్మణరావు, ఖాజామెహినుద్దీన్, దాసరి ఉదయ్, లింగం యలమంద, మాదాసు ఆదాం, పగిడికత్తుల రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రసాదు, పాపినేని వెంకటనారాయణ, రావెళ్ళ సురేష్, మారగాని పద్మారావు తదితరులు పాల్గొన్నారు.




## ఆహో ఏమి రుచి.. ఔరా అనరా మైమరిచి...

**-రుచుల లందు చింతచిగురు రుచే వేరయ్యా..**

**నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్తః**



చింతచిరుగు పేరు చెబితే చాలు ఎవ్వరికైనా..నోట్లో లాలాజలం ఊరకమానదు. చింతచిగురు కనబడితే ఎవ్వరైనా కోయకుండా అస్సలు ఉండరు. ఎందుకంటే చింతచిగురు రుచి అంత గొప్పగా ఉంటుంది. రుచుల లందు చింతచిగురు రుచే..వేరయ్యా అని మనవాళ్ళు గొప్పగా చెబుతుంటారు. చింతచిగురు పచ్చడి, పప్పులో, రొయ్యల్లో, మాసంలో.. ఇక ఏవంటకమైనా చింతచిరుగు ఉంటే అదుర్సే మరి. అటువటి చింతచిగురు దండిగా గల పెద్ద చింతచెట్టు ఇటీవల కొత్తకొత్తూరు గ్రామంలో పెద్దఎత్తున వీచిన గాలి, వానల వలన నేలకొరిగింది. అంతే మరి, ఇక గ్రామం లోని చింతచిగురు రుచి అభిమానులు నేలకొరిగిన చింతచెట్లు పైకి ఎక్కి ఎంతో ఉత్సాహంగా చింతచిగురు కోస్తుండటం గురువారం స్దానిక 'ప్రభాతవార్త' కొత్తకొత్తూరు గ్రామం వెళ్ళినప్పుడు కనిపించిన దృశ్యాన్ని తన సెల్ ఫోన్ కెమేరాలో బంధించారు. ఉత్తగా దొరికే చింత చిగురే కదా అని తక్కువగా అంచనా చేయకండి, బయట మార్కెట్‌లో కిలో చింతచిగురు ధర రూ.600లు పలుకుతుంది..అంటే చింతచిగురు ఏస్దాయిలో ఉందో అర్దం చేసుకోండి...మరి.

## వెదురు చెట్ల బహిరంగ వేలం..

**- ఆసక్తి ఉన్నవారు పాల్గొనవచ్చు..**

**- ఉద్యానవన అధికారిణి అపర్ణ**



**కూసుమంచి, మే 29 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలోని ప్రభుత్వ ఉద్యానవన నర్సరీలో ఉన్న సుమారు 300ల వెదురు చెట్ల కలపను సీల్డ్ టెండర్, బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 2న ఖమ్మంజిల్లా ఉద్యానవన అధికారి సమక్షంలో ఈ వేలం మధ్యాహ్నం చేగొమ్మ నర్సరీ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు నిబంధనలకు లోబడి పాటకు ముందుగా రూ.5వేలు డిపాజిట్ చేయాలని కోరారు. తమ బిడ్ బహిరంగ వేలము ద్వారా తెలియజేయాలని తెలిపారు. వేలములో ఎక్కువ మొత్తం బిడ్ (పైకం) పాడిన వారికే కౌలు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. వేలంలో నెగ్గిన వారు పాటలో మొత్తం సొమ్ములో సగం వెంటనే చెల్లించాలని, చెల్లించని పాట రద్దు చేసి, తరువాతి పాటదారునికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. మొదటి వ్యక్తికి డిపాజిట్ తిరిగి చెల్లించబడదన్నారు. పాట పూర్తి సొమ్మును ఖరారు చేసిన తేదీనాటికి చెల్లించిన తర్వాత మాత్రమే చెట్లను నరికేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పైన తెలిపిన నియమ, నిబంధనలన్నీ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారమే నిర్వహించబడుతుందని అపర్ణ తెలిపారు.

## నేడు కలక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**-వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు**

**నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్తః**



ఈ నెల 30వ తేదీన ఉపాధి హమీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం నగరం లోని జిల్లా కలక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం రాజారాంపేట గ్రామం నందు ఉపాధి హమీ కూలీలతో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కేవలం రెండు వారాల నుండి మూడు వారాలు మాత్రమే ప్రభుత్వం ఉపాధి పనులు కల్పిస్తున్నదని ఆయన చెప్పారు. ఉపాధి హమీ చట్టం ప్రకారం 100 రోజులు పని దినాలు కల్పించాలని ఉన్నా అధికారులు కల్పించడం లేదని ఆయన చెప్పారు. పని చేస్తానన్న కూలీలు అందరికి 150 రోజులు పని కల్పించాలని ఆయన చెప్పారు. కూలీలకు రోజుకు రూ.600లు వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హమీ ప్రకారం కూలీలకు రూ.12వేలు ఆర్దిక సహయం ఇవ్వాలని, ఉపాధి హమీ పని లింక్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. జిల్లా కలక్టరేట్ ముందు జరేగే ధర్నాలో అధిక సంఖ్యలో కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బిరెడ్డి యాకయ్య, షేక్.మెహమూద్, కంటు పుల్లయ్య, నర్సింహరావు, నరసమ్మ, షేక్.బేబీ, ఆకుల బ్రహ్మం, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలను రైతులకు విక్రయించాలి.!

**- విత్తన షాపులను తనిఖీ చేసిన ఏవో సీతారామరెడ్డి, ఎస్ఐ జగదీష్**



**తిరుమలాయపాలెం, మే 29 (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని పలు గ్రామాలలో పురుగు మందులు విత్తన షాపులను మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీష్ తనిఖీ చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన దుకాణ యజమానులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆమోదించిన బీ.టి 1 బీ.టి 2 విత్తనాలను రైతులకు విక్రయించాలని బీ.టి 3 విత్తనాలు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తన షాపులను ఆయన తనిఖీ చేసి ఓ ఫామ్ విత్తనాలను రికార్డులను పరిశీలించారు. తప్పనిసరిగా రైతులు విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేస్తే రసీదులు తప్పనిసరి ఇవ్వాలని, రసీదుపై డీలర్స్ సంతకం రైతు సంతకం తీసుకోవాలని, రైతులు కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకెట్లను వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తన షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గుండెపోటుతో మృతి.!

**తిరుమలాయపాలెం, మే 29 (ప్రభాతవార్త):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన మద్ది ఉపేందర్ రెడ్డి (65) గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో చరవాణిలో మాట్లాడుకుంటూ ఒకసారిగా కుప్పకూలిపోయారు. ఈ క్రమంలో చుట్టుపక్కల స్థానికులు కుటుంబ సభ్యులు, చూడగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. రాజారం గ్రామంలో వ్యవసాయ రైతుగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన మద్ది ఉపేందర్ రెడ్డి, సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీకి చేదోడు,వాదోడుగా ఉండి ముందుండి పార్టీ కార్యక్రమాలు నడిపిస్తున్నారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు జరగనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్

- త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు...
- తొలిబడి అమ్మ వడి.. మలి బడి అంగన్వాడి బడి..
- ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం..
- మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు నెలకు 4000 రూపాయలు అందజేత..
- ప్రారంభించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:**
తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ గారు రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల జబ్బులు మరియు పౌష్టికాహార లోపం తలెత్తుతుందన్నారు. వాటిని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్ తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కిలు ఉంటాయని రోజుకు ఒక చిక్కి తిండటం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైం లో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి మరియు శక్తిని పెంపొంచే విధంగా ఈ చెక్కిలు ఉంటాయని మంత్రి తెలిపారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, గౌరవిద్దాం.. వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న బాలామృతం కొంత మార్చి పిల్లలు ఇష్టంగా తినే విధంగా, రుచికరమైన పదార్థాలను వాళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించి బలంగా తయారయ్యాలాగా అందిస్తామన్నారు. అంగన్వాడి సెంటర్ల నుండి దేశ భవిష్యత్ నిర్మాణం అవుతదని మంత్రి అన్నారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు, పెయింటింగ్ ఇటువంటి వాటి ద్వారా పాఠాలు బోధించాలన్నారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ వారు తయారుచేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్రవ్యాప్తంగా చూపెడతామన్నారు. మొట్టమొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు అందించడానికి ఆమోదం తెలుపుతూ నిన్న సాయంత్రం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు. చిన్న చిరు ఉద్యోగుల కష్టాలు కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో ఆశ వర్కర్ల జీతాల పెంపు మరియు రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా ఉద్యోగస్తులు సహకరించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అమ్మ, నాన్న, ఉపాధ్యాయులు ఈ ముగ్గురు మాత్రమే కీలకమని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు 4 వేల రూపాయలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లితండ్రులు లేని పిల్లలు బాధపడొద్దని ఇంత పెద్ద ప్రభుత్వం మీ వెంట ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన 74 లక్షల 64 వేల రూపాయల చెక్కును పిల్లలకు మంత్రి అందజేశారు. అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రెండు లక్షల రూపాయలు ఆమోదానికి కృషిచేసిన మంత్రి సీతక్కను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు అంగన్వాడీ టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, జిల్లా అధికారులు, అంగన్వాడి టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహిళా మార్ట్‌ను లాభాల బాటలో నడిపించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు**



**ఖమ్మం, మే 29, ప్రభాతవార్త :**
ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్, అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూ.. మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## మావోయిస్టు కుంజం హిడ్మా అరెస్టు

**ఏకె 47 మందుగుండు సామాగ్రి స్వాధీనం**

**చర్ల ,మే29,( ప్రభాతవార్త )**
మావోయిస్టు కీలక నేత ఏరియా కమిటి సభ్యుడు కుంజం హిడ్మాను ఒరిస్సా కోరాపూట్ జిల్లా పోలీసులు అరెస్టు చేసారు. కోరాపూట్ జిల్లా పోలీస్ లు డిస్ట్రిక్ వాలంటరీ ఫర్స్ అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపడుతుండగా ఇతన్న అదుపులోకి తీసుకున్నాతు. అతని వద్ద నుండి ఏకే 47 తుపాకీ 35 రౌండ్ల బుల్లెట్లు 117 డిటోనేటర్లను గన్ పౌడర్ ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన హిడ్మా పై ఒరిస్సా చత్తీస్‌గఢ్ లో అనేక కేసులు ఉన్నాయి. హిడ్మా పై చత్తీస్‌గఢ్ లో ఎనిమిది లక్షల రివార్డు ఒరిస్సాలో నాలుగు లక్షల రివార్డు ఉన్నట్లు ఒరిస్సా పోలీసులు వెల్లడించారు.

